ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

15.6.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 17 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.



9119949944

7897222788 - 7897222789




# సమగ్ర దర్యాప్తు

## విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

- వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.

04



## విదేశాలకు మోదీ

- జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన

04

# పదేళ్ల తర్వాత

## హైటెక్స్‌లో సినీ సందడి

### అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



**హైదరాబాద్,జూన్ 14:** తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరే కాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్

మిగతా 2 లో



## వరుసగా రెండోరోజూ ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్

- జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు

**హైదరాబాద్,జూన్14 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడు తున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్‌రావు, తదితరులు

మిగతా 2 లో



## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- మాజీ మంత్రి హరీష్ రావు

03

## అయోధ్యలో రామదర్బార్ దర్శనం

భక్తులకు అనుమతించిన ట్రస్ట్

04



## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

02

## ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులు



04

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

- వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
- పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
- బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు.

02



## 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

- సామాజిక తెలంగాణ కోసం విద్యార్థులు పోరాడాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

02



# హైటెక్స్‌లో సినీ సందడి

మొదటి పేజీ తరువాయి

పాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో



స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## వరుసగా రెండోరోజూ ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న కెసిఆర్ మ-రోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటు-న్నారు. అందుబాటు-లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ ఛైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

## 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, జూన్ 14 :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫొటో విడుదల చేసిందని.. ఆ ఫొటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడు తున్నారని.. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని.. చేస్తున్న జాబ్‌లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని.. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి అని.. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని.. దాదాపు రూ. 8వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని.. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్య భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోందని.. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలని సూచించారు.

## మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్

### నలుగురు మావోల మృతి

**భోపాల్,జూన్ 14 :** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

### సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్

### తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

**హైదరాబాద్,జూన్ 14 :** గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

### వేగంగా పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, జూన్14 :** నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలని, నాలా ఆక్రమణలుంటే తొలగించాలన్నారు. శుక్రవారం చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. చింతలబస్తీలో మూడ్రోజుల క్రితం తొలగించిన నాలా ఆక్రమణల కింద భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. శంకర్ పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్, కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్ పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్, హాఖీమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరదనీరును తీసుకువస్తుంది. చింతల్ బస్తీలో ఇటీవల హైడ్రా అధికారులు నాలాల కబ్జాలను తొలగించే సమయంలో ధ్వంసమైన వాటర్ బోర్డు మెయిన్ పైప్ లైన్ ను అధికారులు రిపేర్లు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పనులను ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సందర్భంగా బంజారాహిల్స్ సంప్ ఔట్ లెట్ నుంచి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచినీటిని సరాఫరా చేసే 300 ఎంఎం డయా పైప్‌లైన్ దెబ్బతిన్నది. స్పందించిన అధికారులు రిపేర్లు పూర్తి చేసి సరఫరా పునరుద్ధరించారు. అంతకు ముందు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.

## చేవెళ్లలో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు

### కూల్చేసిన రెవెన్యూ సిబ్బంది

గ్రేటర్ హైదరాబాద్ లో ఓ వైపు హైడ్రా,మరో వైపు రెవెన్యూ,జీహెచ్‌ఎంసీ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు నేలమట్టం చేస్తున్నారు. కొన్ని చోట్ల పర్మిషన్ లేకుండా ఇష్టారాజ్యంగా భవనాలు,బిల్డింగ్ లు కడుతున్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. షాబాద్ మండల పరిధిలో హైతాబాద్ గ్రామం రెవెన్యూలోని సర్వే నెంబర్ 8 లో 42 ఎకరాల ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగించారు

షాబాద్ ఎమ్మార్వో, అధికారులు. ఇష్టానుసారంగా హైతాబాద్ లో ఉన్నటువంటి బడా నాయకులు డబ్బుల కోసం వేరే వ్యక్తులకు షాపులు వేసుకొని నెలసరి మామూలు ఇవ్వాలని డిమాండ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం అధికారులకు తెలియడంతో అధికారులు ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలను జేసీబీ సాయంతో తొలగించారు. ఇలాంటివి జరగకుండా అక్రమ నిర్మాణాలను అరికట్టాలని గ్రామ-స్తులు ప్రభుత్వ అధికారులను కోరారు. నాలాలు ఆక్రమించి, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా వెలిసిన నిర్మాణాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, హైడ్రా వీటిపైనే ఫోకస్ పెట్టింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది.



## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

### త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు

**హైదరాబాద్, జూన్ 14 :** తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్ల కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ-సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

**కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం**

**పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు**

**బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం**

**హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్, జూన్ 14:** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ



జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు– పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

**దానికోసం డబ్బులు వృథా చేయరాదు**

**అన్నీ తానే అన్న కెసిఆర్ ఇప్పుడు కేబినేట్ అంటున్నారు**

**విమర్శలు గుప్పించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని**



**హన్మకొండ,జూన్14 :** ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేందప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

## కాళేశ్వరం ముందు అంతా కాకమ్మ కబుర్లు

**అంచనాలు పెంచడంపై కమిషన్ నిజాలు రాబట్టాలి**

**మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్**



**హైదరాబాద్,జూన్14 :** కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం తెలుస్తోందన్నారు. బండారం బయట పడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలన్నారు. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుంది

**కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా**



**సిద్దిపేట, జూన్ 14:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లాలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అలాగే సిద్దిపేట రంగదాంపల్లి వద్ద అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు మంత్రి వివేక్ వెంకటస్వామి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణులు మెదక్ జిల్లాలో ఇంతటి ఘనస్వాగతం పలకడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అపూర్వ స్పందన వస్తోందని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికలనూ దృష్టిలో పెట్టు–కొని గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అన్నారు. విభేదాలను పక్కన పెట్టి సమస్యలు పరిష్కారం చేసుకుందామని కోరారు. సిద్దిపేటలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మాటిచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకుందాం, వారానికి ఒక్కసారి సిద్దిపేటకి వస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

## నూనె శ్రీధర్ కేసులో కూపీ లాగుతున్న ఎసిబి

**ఉన్నతాధికారి ఆదేశాలను బేఖాతర్ చేసినట్లు గుర్తింపు**

**హైదరాబాద్,జూన్ 14 :** అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన కాళేశ్వరం ఎస్ఈసీ నూనె శ్రీధర్ వ్యవహారంలో సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నూనె శ్రీధర్ వ్యవహారంలో మరి కొంతమంది ఇరిగేషన్ అధికారుల పాత్ర ఉన్నట్టుగా ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. 2024 జూన్ 27న నూనె శ్రీధర్‌ను ఇరిగేషన్ చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆదేశించారు. అయితే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాలను కూడా నూనె శ్రీధర్ పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ కూడా ఏడాది పాటు చొప్పదండిలోనే ఈఈగా శ్రీధర్ పని చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది. ఈఎన్‌సీ అనిల్ ఆదేశాల మేరకే శ్రీధర్ అక్కడే పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూనె శ్రీధర్‌కు ఈఎన్‌సీ అనిల్‌కు ఉన్న సంబంధాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. ఇరిగేషన్ చీఫ్‌గా ఉండి ప్రిన్సిపాల్ సెక్రటరీ చేసిన ట్రాన్స్‌ఫర్‌ను కూడా ఆపినట్టు– అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో నూనె శ్రీధర్‌ను కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అలాగే ఈఎన్‌సీ అనిల్ పాత్రపైనా ఏసీబీ విచారణ జరిపే అవకాశం ఉంది. అక్రమాస్తుల కేసులో నూనె శ్రీధర్‌ను ఏసీబీ అరెస్ట్ చేయగా.. ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. శ్రీధర్‌కు సంబంధించిన అంశాలపై ఏసీబీ అధికారులు చాలా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి, ఇరిగేషన్ శాఖ అధికారులతో నూనె శ్రీధర్‌కు ఉన్న సంబంధాలు ఏంటి.. ఇతనికి ఎవరైనా సహకారం అందించారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల శ్రీధర్‌కు సంబంధించి సుమారు 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు, ఆస్తుల చిట్టాను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో గ్రాండ్‌గా శ్రీధర్ తన కుమారుడి వివాహం జరిపించారు. హైదరాబాద్‌లో హల్దీ, సంగీత్ ఫంక్షన్లు నిర్వహించగా.. థాయిలాండ్‌లో వివాహం జరిపించారు. ఇందుకోసం శ్రీధర్ కోట్లు కుమ్మరించినట్లు తెలుస్తోంది. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌కు ఇంత భారీ మొత్తంలో ఆస్తులు, ఆదాయం ఎలా సమకూరింది అనే అంశాలపై ఏసీబీ దృష్టి సారించింది.

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

**ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం**

**కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు**

**నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్, జూన్14 :** గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకు పోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి–బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి– బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ–ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

## సిఎంపై ఫిర్యాదు చేస్తే చర్యలు ఉండవా

**బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్,జూన్14 :** తెలంగాణ ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్ములా ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రానికి రావాల్సిన వేలాది కోట్ల రూపాయాల ఆదాయానికి గండి పడిందని నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. కానీ ఇంత వరకు సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. కనీసం పోలీసులు ఫిర్యాదుదారునైన తనను విచారించకుండానే కేసు క్లోజ్ చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. సీఎం లేదా హోంమంత్రి మీద కేసు పెట్టకూడదని బీఎన్ఎస్ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉందా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. ఉల్టా.. చేయని నేరానికి, ఫార్ములా వ్యవహారంలో ఒక తుపైల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేటీ–ఆర్‌కు నోటీ–సుల మీద నోటీసులు పంపుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? సీఎంకు ఒక రూల్.. సామాన్యులకు మరో రూలా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## బిఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే

**రేవంత్ సిఎంగా ఉంటేనే మేలు: కవిత**

**హైదరాబాద్,జూన్ 14 :** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక ఉద్యోగి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి ముందు ఆయన ఉద్యోగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆమె మీడియాతో చిట్ చాట్ సందర్భంగా, రేవంత్ రెడ్డికి పార్టీ అధినేతల అపాయింట్ మెంట్ దొరక్కట్లేదని తెలియజేశారు. బిఆర్ఎస్ మళ్లీ గెలవాలంటే రేవంత్ రెడ్డి సిఎంగా కొనసాగాలని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి తరపున పోరాటం చేశామని, ఈ నెల 17న మెదక్ లో బిసి రిజర్వేషన్లపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ధర్నాలు, రైల్ రోకోలు, అవసరమైతే బంద్ కు పిలుపు ఇస్తామని, ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని సూచించారు. నరేంద్రమోడీని కలిసిన సిఎం రేవంత్ రెడ్డి బిసి బిల్లు గురించి కనీసం అడగలేదని, బిజెపికి కూడా బిసిలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీసేలా పాఠ్యపుస్తకాలు మారు–స్తున్నారని, కుమురంభీమ్ చిత్రపటం తొలగించి సైబర్ టవర్స్ ఫొటో ముద్రించారని కవిత మండిపడ్డారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపికి ప్రేమ

**మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,జూన్ 14 :** కాంగ్రెస్, బిజెపిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైరయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముల్లుకుచ్చుకుంటే.. రాష్ట్ర బిజెపి నేతలకు నొప్పిలేస్తుందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రాజెక్టులలో జరుగుతున్న నష్టాల మీద రాష్ట్ర బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో నష్టాలపై ఎలాంటి కమిషన్లు వేయదని.. విచారణ కూడా చేయదన్నారు. శ్రీశైలం సొరంగం కూలినా.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినా.. వట్టెం పంప్ హౌస్ మునిగినా.. కేంద్రం ఎందుకు కమిషన్లు పంపడం లేదని మాజీ మంత్రి ప్రశ్నించారు. వాటి మీద విచారణకు రాష్ట్ర బిజెపి నేతలు ఎందుకు డిమాండ్ చేయరని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

# సమగ్ర దర్యాప్తు




## విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ
## వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
## బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
## భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
## కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ,జూన్14 :** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మ-రణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.




# విదేశాల పర్యటనకు మోదీ

## జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
## నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన

**న్యూఢిల్లీ,జూన్14 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు దైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

# అయోధ్యలో రామదర్బార్ దర్శనం

## భక్తులకు అనుమతించిన ట్రస్ట్




**అయోధ్య,జూన్ 14:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం మొదటి అంతస్తులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం తొలిసారిగా భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నారు. శనివారం నుంచి భక్తులను రామ దర్బార్ సందర్శనకు అనుమతించాలని ట్రస్ట్ నిర్ణయం తీసుకుంది. దీంతో శనివారం సాయంత్రం 5-7, 7-9 గంటల మధ్య రెండు స్లాట్లలో రామ దర్బార్‌ను సందర్శించేందుకు పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించాలని నిర్ణయించిట్టు శ్రీ రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా తెలిపారు. రామదర్బార్ ప్రతిష్ఠాపన జూన్ 5వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 1.25 నుంచి 1.40 గంటల మధ్య అభిజిత్ ముహూర్తంలో జరిగింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, హనుమంతుడితో కూడిని రామదర్బార్ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. వీటితోపాటు-ఆలయ ప్రాంగణంలో మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ జరిగింది. రామ్‌లల్లా దర్శనం తరహాలోనే రామదర్బార్ దర్శనానికీ పాసులు జారీ చేస్తున్నామని అనిల్ మిశ్రా తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక స్లాట్ ఉంటుందని, ఒక్కో స్లాట్‌కు 300 పాసులు జారీ చేస్తామని చెప్పారు. ఉదయం 7-9, 9-11, మధ్యాహ్నం 1-3, 3-5, సాయంత్రం 5-7, 7-9 వరకూ దర్శనం స్లాట్‌లు ఉంటాయని చెప్పారు.

# లక్కీ నంబరే కొంపముంచిందా?

## రెండుసార్లు టిక్కెట్ క్యాన్సిల్ చేసుకున్న రూపాని

**అహ్మదాబాద్,జూన్14 :** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ ప్రయాణానికి సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. లండన్‌లో ఉన్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు వెళ్తున్న రూపాణీ.. అంతకుముందు రెండుసార్లు వెళ్లేందుకు సిద్ధమై టికెట్ రద్దు చేసుకున్నట్లు తెలిసింది. చివరకు మూడోసారి బయలుదేరినప్పటికీ గమ్యాన్ని చేరకముందే విమాన ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు ఆయన లక్కీ నంబర్‌గా భావించే '1206' సంఖ్య కలిగిన తేదీనే ఆయనకు చివరి ప్రయాణం అయ్యింది. రూపాణీ వ్యక్తిగత వాహనాలన్నీ అదే నంబరుతో ఉన్నట్లు సమాచారం. అయితే ఆ లక్కీ నెంబరే గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణం తీసిందనే ఓ చర్చ అయితే ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్ రూపానీ లక్కీ నెంబర్ 1206. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా.. ఈ నెంబరే తన అధికారిక వాహనానికి పెట్టుకున్నారు. అలాగే ఆయన సొంత వాహనాలు.. కారు, స్కూటర్‌లకు సైతం ఇదే నెంబర్ వచ్చేలా ఆయన చూసుకున్నారు. అయితే ఆయన.. తన లండన్ ప్రయాణాన్ని సైతం లక్కీ నెంబర్ వచ్చేలా చూసుకున్నారు. కానీ తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలిచినట్లుగా.. ఆ రోజు ప్రయాణమే ఆయనకు చివరి ప్రయాణం కావడం గమనార్హం. ఈ లక్కీ నెంబర్ రోజు తన ప్రయాణాన్ని ఆయన వరుసగా రెండు సార్లు టికెట్ బుక్ చేసుకుని మరీ రద్దు చేసుకున్నారు. మాజీ సీఎం విజయ్ రూపానీ కుమార్తె లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. దీంతో కుమార్తె వద్ద కొన్ని రోజులు ఉండి.. తిరుగు ప్రయాణంలో భార్యను తన తీసుకు రావాలని మాజీ సీఎం విజయ్ రూపానీ భావించారు. అందులో భాగంగా తొలుత లండన్ వెళ్లేందుకు మే 19వ తేదీన ఆయన విమాన టికెట్ బుక్ చేసుకున్నారు. ఆ తర్వాత దీనిని రద్దు చేసుకున్నారు. అనంతరం జూన్ 5వ తేదీన లండన్ వెళ్లాలని భావించారు. ఆ టికెట్‌ను సైతం రద్దు చేసుకున్నారు. చివరగా తన లక్కీ నెంబర్ కలిసేలా జూన్ 12న లండన్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఎయిర్ ఇండియా విమానంలో 12డీ నెంబర్ సీటును బుక్ చేసుకున్నారు. ఈ ప్రయాణంలో తన లక్కీ నెంబర్‌గా భావించిన రోజే ఆయన మరణించారు. జూన్ 12వ తేదీ 1.38 గంటలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కొన్ని నిమాషాలకే కుప్ప కూలి మంటల్లో దగ్ధమైంది. అందులో రూపానీ కూడా ఉన్నారు.


AADHAAR

# ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్14 :** ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.

# విమాన ప్రమాదాలు జరక్కుండా అప్రమత్తం

## అంతర్గత ఆడిటింగ్‌లు..ప్రత్యేక తనిఖీలు
## ఎయిరిండియా బోర్డు నిర్ణయం




**న్యూఢిల్లీ,జూన్ 14:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు-సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం ఇటీ-వల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులతో ఉద్రిక్తత

## క్షిపణి దాడులు ఆపకుంటే టెహ్రాన్‌ను ధ్వంసం చేస్తామన్న ఇజ్రాయిల్

**టెహ్రాన్,జూన్ 14 :** ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. ఇరాన్ క్షిపణి దాడుల క్రమంలో శనివారం ఇజ్రాయెల్ రక్షణ్ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ పై క్షిపణి దాడులు ఆపకపోతే టెహ్రాన్ నగరాన్ని మొత్తం కాల్చి బూడిద చేస్తామని హెచ్చరించారు. జూన్ 13న ఇరాన్ అణు , సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సీనియర్ కమాండర్లు అణుశాస్త్రవేత్తలతో సహా 78 మంది మృతిచెందారు. ప్రతీకారంగా ఇరాన్.. ఇజ్రాయెల్ భూభాగంలో డ్రోన్లు, 150 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. జెరూసలేం, టెల్ అవీవ్, రిషాన్ లెజియాన్, రామత్ గాన్ లలో భారీ విధ్వంసం జరిగింది. ముగ్గురు ఇజ్రాయెలీలు చనిపోగా.. డజన్లకొద్దీ పౌరులు గాయపడ్డారు. దాడులు, ప్రతీకార దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను మరింత పెంచేలా కనిపిస్తోంది. ఇరాన్ పై ఇజ్రాయెల్ మరిన్ని దాడులు చేస్తామని హెచ్చరిస్తోంది. మ-రోవైపు ఇరాన్ క్షిపణి దాడులను అడ్డుకోవడంలో సాయం చేస్తే యూఎస్, యూకే , ఫ్రాన్స్ స్థావరాలు లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ బెదిరించింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత.. ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగితే ప్రాంతీయ సంఘర్షణకు దారి తీసే ప్రమాదం ఉన్నందున ఇజ్రాయెల్ కు యూఎస్ సైనిక మద్దతునుపెంచింది. అమెరికన్ వైమానిక రక్షణ వ్యవస్థలు ఇరానియన్ క్షిపణులను అడ్డుకోవడంలో సాయ పడ్డాయని అమెరికన్ రక్షణ అధికారి చెప్పడం ప్రత్యక్షంగా అమెరికా జోక్యాన్ని ఇరాన్ తప్పుపడుతోంది. క్షిపణి దాడులను అడ్డుకుంటే అమెరికా సైనిక స్థావరాలపైకూడా దాడులు తప్పవని హెచ్చరించింది. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను తగ్గించాలని పిలుపులు వస్తున్నప్పటికీ రెండు వైపులా వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. దీంతో రెండు దేశాలు మరింత సైనిక చర్యకు పాల్పడే అవకాశం గంట గంటకూ పెరుగుతోంది.

# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

## 19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు



**న్యూఢిల్లీ,జూన్ 14 :** ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండింది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడింది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.








"కన్నతల్లి లేకపోతే.. రోడ్డుమీద ఎవరినైనా 'అమ్మా'.. అని పిలిచి బంధాన్ని కలుపుకోవచ్చు! కానీ, 'నాన్న' అనే పిలుపుఒక్కసారి దూరమైతే, గుండెలు పగిలేలా ఏడ్చినా.. దిక్కులు పిక్కటిల్లేలా పిలిచినా బదులు రాదు. ఎందుకంటే.. ఆ పిలుపు రక్తం పంచిన 'తండ్రి'కే సొంతం. ఇది నాన్నకు మాత్రమే ప్రత్యేకం..'నేటి సాక్షి' ద్వారా.. 'నాన్నకు ప్రేమతో'..

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

# నాన్నెప్పుడూ ఓ 'అజ్ఞాతవాసే!

## 'నాన్న' ఆల్టర్నేట్ లేని ఓ 'బ్రాండ్'





నాన్న.. ఎప్పుడూ ఒంటరివాడే.! అమ్మా.. పిల్లలూ ఒక్కటౌతుంటారు ఈ సృష్టిలో.. నాన్న ఎప్పుడూ తుంటరివాడే.! అమ్మమాత్రమే తరుచూ.. మంచిది అవుతూ ఉంటుంది.. పిల్లల దృష్టిలో! కని.. పెంచటం.. అమ్మే అన్నట్లు కనిపిస్తుంది.! నాన్నబాధ్యత ఏమీ లేనట్టు అనిపిస్తుంది. కనటం అమ్మే అయినా.. కలలుకనటం నాన్న పనేనని.. ఎంతమంది పిల్లలకు అర్థమవుతుంది? పెంచటం కూడా.. అమ్మే అయినా..? బాధ్యతెరిగి పెరగటం నాన్నవల్లేనని.. కొంతమంది పిల్లలకే బోధపడుతుంది.!! సేవ చేయటం అమ్మవంతు.. సరిచేయటం నాన్నతంతు.!! అమ్మకు ఎప్పుడూ పిల్లలలోని గుణాలే కనబడుతాయి.! నాన్నకు మాత్రం పిల్లలలోని గుణాలతోపాటు దోషాలు కూడా కనబడుతాయి.!! ప్రేమించటం అమ్మవంతు అయితే.. దీవించటం నాన్నవంతు.!! ఆకలి తీర్చటం అమ్మవంతు అయితే.. ఆశలుతీర్చటం నాన్నవంతు.!! అమ్మప్రేమ అనుక్షణం బహిర్గతమౌతుంటుంది.. నాన్న దీవెన ప్రతిక్షణం అంతర్గతంగానే ఉంటుంది.!! అమ్మగుండెలో.. పిల్లల సుఖానికి.. సంబంధించిన ఆలోచనే ఉంటుంది.! నాన్నగుండెలో పిల్లల క్షేమానికి అనుబంధించిన ఆవేదనే ఉంటుంది.!! అమ్మ ఆరాటాన్ని కన్నీళ్లు చెపుతాయి.! నాన్న ఆత్రుతని కళ్లు మాత్రమె చెపుతాయి.!! కనిపించే ఆరాటం అమ్మది.. కనిపించని పోరాటం నాన్నది.!! అమ్మకి లైకులెక్కువ.. నాన్నకి షాకులెక్కువ.!! అమ్మ ఏడవటం కనిపిస్తుంది.. నాన్న ఎద చెరువవటం కనిపించదు.!! గుర్తింపు తెచ్చుకున్న దేవత అమ్మ.! ఏ గుర్తింపూ పొందలేని దేవుడు నాన్న.!! పిల్లల జీవితానికి అమ్మ ఒకకళ అయితే.!నాన్న ఓ అజ్ఞాత కళాపోషకుడు.!! కనిపించే దేవత అమ్మ అయితే.. కనపడని దేవుడు నాన్న.!! పిల్లల ఓట్లే అమ్మకు ఆస్తి.. నాన్నకు మాత్రం అన్నీ నాస్తి.!! ... అందుకే నాన్నెప్పుడూ ఓ 'అజ్ఞాతవాసే'.!!

### మరి.. ఎప్పుడు.? ఎక్కడ మొదలైంది.?

మొట్టమొదటి 'ఫాదర్స్-డే'ను జూన్ 19, 1910న వాషింగ్టన్ రాష్ట్రంలో జరుపుకున్నారు. అయితే, 1972లో - అధ్యక్షుడు వుడ్రో విల్సన్ మదర్స్ డేను అధికారికంగా ప్రకటించిన 58 సంవత్సరాల తర్వాత - 'తండ్రులను గౌరవించే రోజు' యునైటెడ్ స్టేట్స్‌లో దేశవ్యాప్తంగా సెలవుదినంగా మారింది.'మదర్స్-డే'.. 'ఫాదర్స్-డే'కి ప్రేరణ.! ఫాదర్స్ డేను మ్నొదటిసారిగా అమెరికాలో సెలబ్రేట్ చేసుకునేవారు. 1910 జూన్ మూడో ఆదివారం నాడు వాషింగ్టన్ వైఎంసీఏలోని స్పోకేన్‌లో సోనోరా స్మార్ట్ డాడ్ ఫాదర్స్ డే సెలబ్రేట్ చేశారు. అప్పుడు జూన్ 19న 'ఫాదర్స్-డే'వచ్చింది. అయితే అప్పటికే ప్రతి సంవత్సరం 'మదర్స్-డే' సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సోనోరా స్మార్ట్ డాడ్ తండ్రులకు కూడా ఓ రోజు ఉండాలని ఆమె భావించింది.సోనోరా తండ్రి పేరు విల్లియం జాక్సన్ స్మార్ట్. ఆరుగురు పిల్లలకు తండ్రి. కష్టపడి ఆరుగురు పిల్లల్ని పెంచి పెద్ద చేశారు. తన తండ్రి కష్టాలను, బాధ్యతల్ని దగ్గర్నుంచి చూసిన సోనోరా ఫాదర్స్ డే జరుపుకోవాలని నిర్ణయించుకుంది. పిల్లల కోసం తమ జీవితాలను ధారపోసే తండ్రులకి కూడా ఒక రోజు ఉండాలన్న ఉద్దేశంతో సోనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ ఫాదర్స్ డేను ప్రారంభించింది. తన తండ్రి పుట్టిన రోజు అయిన జూన్ 5న ఫాదర్స్ డే సెలబ్రేట్ చేయాలనుకున్నది. ఆ తర్వాత 1972 లో జూన్ 3వ ఆదివారాన్ని ఫాదర్స్ డేను జరుపుకునే ఆనవాయితీ ప్రారంభమైంది. ఆ తర్వాత ఇతర దేశాలతో పాటు, భారతదేశంలోను ఇదే రోజున 'ఫాదర్స్- డే'ను జరుపుకుంటున్నారు.!!



**కడుపులో 'నవమాసాలు' మోయని 'అమ్మ'**

**జీవితాంతం 'బాధ్యత'గా భావించే 'బాపు'**

**జూన్ 15 మూడో ఆదివారం 'ఫాదర్స్-డే'**

### అమ్మకే కాదు.. నాన్నకూ ఓ రోజుంది

నాన్న ప్రేమను బాధ్యతలో చూడగలం.. తల్లి జీవితాన్ని ఇస్తే..ఆ జీవితానికి దారిచూపేవాడు నాన్న.! మీకు వచ్చే ఎంతటి కష్టానికైనా ముందు నిలుచుంటాడు. అలాంటి తండ్రుల కోసం ప్రత్యేకంగా ఒకరోజు ఉంది. జూన్ 15న(మూడో ఆదివారం 'ఫాదర్స్-డే' బిడ్డను కడుపులో మోసేది తల్లి అయితే.. గుండెల మీద పెట్టుకుని జీవితాంతం చూసేవాడు తండ్రి. సాధారణంగా మన తండ్రి మనల్ని సముద్రమంత ప్రేమిస్తున్నా.. దానిని చూపించరు. కొంతమంది తండ్రులు తమ పిల్లలతో స్నేహితుల్లా ఉంటారు, మరికొందరు చాలా కఠినంగా ఉంటారు. వారు తమ పిల్లలను ప్రేమించరని కాదు, కానీ తమ ప్రేమను వ్యక్తపరిచే విధానం అది. ఒక కూతురు పెళ్లి చేసుకున్నప్పుడే తండ్రి ప్రేమ ఏంటో తెలుసుకుంటుంది. కొడుకు తండ్రి అయినప్పుడే తెలుసుకుంటాడు. తన పిల్లలు తాను కోరుకున్న విధంగా మంచి వ్యక్తులుగా ఎదిగితే..ఆ సంతృప్తి తండ్రి కళ్లలో కనిపిస్తుంది.!!









'రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా'? 'వడ్డించే వాడు మనోడైతే ..ముక్కలకు కరువా'? అన్నట్టు.. కథలాపూర్ 'వార్త' విలేకరి 'ఆత్మహత్యాయత్నం' ఉదంతంపై 'అడ్డా'ల వద్ద చర్చోపర్చలు సాగుతున్నాయి. 25 ఏళ్లుగా 'పాత్రికేయ వృత్తి'లో ఉన్న 'వనతడుపుల నాగేశ్వరవరప్రసాద్' గత బుధవారం మెట్ పల్లి మండలం 'చౌలమద్ది' 'గుడేటికాపు' కుల పెద్దల అహంకారపూరిత మాటలకు మనస్తాపం చెంది, మరణమే శరణ్యమని 'ఆత్మహత్య'కు యత్నించాడు. చివరి సమయంలో ఆసుపత్రికి తరలించినప్పటికీ.. తాగిన పురుగుల మందు 'విష'మించి రక్తంలో కలిసిపోతుండడంతో గంటగంటకు అతని ఆరోగ్య స్థితి మరణం వైపు ప్రయాణిస్తోంది. మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి 72 గంటలపాటు చికిత్స అందించినా మరింత దిగజారుతూ వస్తోంది. శుక్రవారం ఇంకింత క్లిష్టతరం కావడంతో ఆయన్ని హుటాహుటిన కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఐనప్పటికీ నాగేశ్వర్ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. నిజానికి ఎనిమిదేళ్లుగా అతని 'భూ-పంచాయతీ' పరిష్కరించలేనంత కఠినతరమైందా? పదుల సంఖ్యలో 'పంచాయతీ'లు.. 'పైరవీ'లు.. ఎన్నోసార్లు 'విన్నపాలు'.. అన్నీ 'కులపెద్దల' ధనహంకారం ముందు దిగదుడుపే అయ్యాయి. కాగా.. 'వార్త' విలేకరి 'ఆత్మహత్యాయత్నం' చేసుకున్న ఉదంతం చినికి చినికి గాలి వానగా మారి 'కారణమైన కులపెద్దలు' జైలుకు వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. జర్నలిస్టు సంఘాలు కూడా నాగేశ్వర్ కు మద్దతుగా రోడ్డెక్కి ఆందోళన చేపట్టేందుకు 'భవిష్య కార్యాచరణ' రూపొందిస్తున్నారు. మరోవైపు 'కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘం' తరపున కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావుకు 'చౌలమద్ది'.. 'గుడేటికాపు' కుల పెద్దలపై క్రిమినల్ కేసు పెట్టాలని శనివారం ఒక వినతిపత్రం సమర్పించారు. 'అడ్డాల వద్ద' ఈ ఉదంతంపై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

## 'ఆది శీనన్న' తలుచుకుంటే

# అదెంత పని!?

## 'వార్త' విలేకరి 'ఆత్మహత్యాయత్నం' ఉదంతంపై చర్చోపర్చలు



### ఆది శీనన్న.. ఏం చేయొచ్చు!?

వేములవాడ ఎమ్మెల్యే.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 'వార్త' విలేకరి 'ఆత్మహత్యాయత్నం' చేసుకుని ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య ఉన్నారన్న సమాచారం అందుకుని హుటాహుటిన జగిత్యాల చేరుకుని నాగేశ్వర్ ను పరామర్శించారు. ఆరోగ్యస్థిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి.. మీరు ఏం చేసైనా సరే.. నాగేశ్వర్ కు పూర్తిస్థాయిలో చికిత్స అందించి ప్రమాదం నుంచి గట్టెక్కించాలని ఆకాంక్షించారు.'నేను మీ వాడిని.. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా.. ఎలాంటి సహాయం కావాలన్నా..నన్ను వాడుకోండని.. నాగేశ్వర్ సోదరులైన శంకర వరప్రసాద్, ఈశ్వరవరప్రసాద్,రమేష్ లకు గట్టి హామీ ఇచ్చారు.ఓకే.! సంతోషం.ఈ మాట చాలు.. మానసికంగా కొండంత భరోసానిస్తుంది. కానీ..ఆయన ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సివచ్చిందో..'ఆ-పరిష్కారం' ఎవరు చూపాలే.? ఆ పరిష్కారం 'ఆది.శీనన్న' 'ప్రభుత్వ విప్' హెూదాలో చేయలేడా.? అంటే.? ఖచ్చితంగా చేయొచ్చు. గత 25 సంవత్సరాలుగా 'కథలాపూర్' విలేఖరిగా వేములవాడ నియోజకవర్గంలోనే ఆయన విధులు నిర్వహిస్తున్నారు.ఆ సుపరిచయం.. అతన్ని కాపాడుకునే బాధ్యత 'ఆది శీనన్న'కే ఎక్కువుంది.! పైగా అతనిప్పుడు 'ఈక్వల్ టు-మినిస్టర్' స్థాయి. నిజంగా అతను ఈ సమస్యను పరిష్కరించాలని తలుచుకుంటే.. నిమిషాల్లో తన హెూదాను ఉపయోగించి.. 'డిజీపి' దగ్గర కూర్చుని.. 'ఎస్పీ'కి మాట్లాడించి.. కుల పెద్దల నుంచి ముక్కుపిండి 'విలేకరి-నాగేశ్వర్' ఇచ్చిన 'రూ. కోటీ పదిహేడు లక్షలు' ఇప్పించొచ్చు. ఎందుకంటే స్టేట్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.!

**అలా చేస్తే.. కోరుట్ల నియోజకవర్గంలో 'బీఆర్ఎస్ పార్టీ' తరపున ఎమ్మెల్యే సంజయ్ అధికారంలో ఉన్నారు. వారికి ఎక్కడ 'ఓటు బ్యాంకు' గల్లతవుద్దేమోని.. వారు రెండు నాల్కల ధోరణి అవలంబిస్తూ.. ఈ 'ఒకే ఒక్కడి' కోసం రిస్క్ ఎందుకు తీసుకోవాలని సపోర్ట్ చేయట్లేదు.**

సరిగ్గా.. ఇదే పాయింట్ వద్ద 'ఆది శీనన్న' అటు డీజీపీ ద్వారా ఆదేశాలు ఇప్పించి.. ఇటు నర్సింగ్ రావు ద్వారా 'కులపెద్దల'తో మాట్లాడి సమస్యను చాలా ఈజీగా పరిష్కరించవచ్చు. ఇలా చేసే అవకాశం ఉండికూడా చేయకపోతే.. 'రాజకీయ పరంగా' అందరూ 'ఓటు బ్యాంకు'ను కాపాడుకునేందుకు 'నోట్లో గులాబ్ జామూన్' పెట్టుకుని 'తియ్యటి డ్రామా'లు ఆడుతున్నట్టే లెక్క. **ఇది కన్ఫర్మ్.!**

- ఆది శీనన్న ఇలా చేయొచ్చు..
- అలా చేస్తే.. రాజకీయపరంగా జువ్వాడికే ప్రయో'జనం'
- మాజీ ఎమ్మెల్యే రెండు నాల్కల ధోరణి 'కులపెద్దల'కే మేలు
- తండ్రి మాట కాదని కొడుకు (ప్రస్తుత ఎమ్మెల్యే) విలేకరికి మద్దతు ఇవ్వగలరా?
- 'ఓటు బ్యాంకు రాజకీయాలు'.. 'ప్రెస్సోడి'కి ఎంతవరకు సహకరిస్తాయి?
- రాజకీయ పరంగా కాకుండా 'పోలీసులూ' సహకరించవచ్చు
- చివరాఖరికి 'మానవీయ కోణం'లో తీసుకున్న 'బయాన' తిరిగిచ్చేయవచ్చు?
- జర్నలిస్టు సంఘాలు రోడ్డెక్కితే?
- 'జర్నలిస్టు'ను దూషిస్తే? 'ఆత్మహత్యకు ప్రేరేపిస్తే? చట్టం ఏం చేయొచ్చు
- 'కులపెద్దలు' ఇక జైలుకెళ్లక తప్పదా?



### కథలాపూర్-కోరుట్ల కాంగ్రెస్ నేతల ఒత్తిడి చేస్తే..

25 ఏళ్లుగా కథలాపూర్‌లో నాగేశ్వర్ 'వార్త' విలేకరిగా సేవలందిస్తున్నారు. అందులోనూ ఆయన ఆది శ్రీనివాస్ కు అత్యంత సన్నిహితుడు. కాంగ్రెస్ పార్టీకి కొన్ని వందల వార్తల కవరేజీని స్థానిక పార్టీ నాయకులకు 'పుక్కట్ల' రాసి ఉంటాడు. ఆ కృతజ్ఞతభావంతో 'ఆది శీనన్న'పై ఒత్తిడి తెచ్చి సహకరించాలని కోరవచ్చు. ఇదే క్రమంలో నాగేశ్వర్ సోదరులైన శంకరవరప్రసాద్.. ఈశ్వరవరప్రసాద్ లు వారి బావమరిది కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కుటుంబీకులు. గత 30 ఏళ్లుగా జువ్వాడి కుటుంబానికి విధేయులు. ఈ కోణంలో చూసినా 'జువ్వాడి-ఆది'లు కలిసి కూడా నాగేశ్వర్ సమస్యను పరిష్కరించడం పెద్ద ముచ్చట కాదని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

### మాజీ-తాజా' ఎమ్మెల్యే లకు 'ఓటు బ్యాంకే' ముఖ్యం

ఎనిమిదేళ్లుగా ఎన్నోసార్లు.. 'అయ్యా..దొరా బాంఛెన్' అన్నరీతిలో 'తన సమస్య పరిష్కారం' కోసం పడిగాపులు కాసినా..తన రెండు నాల్కల ధోరణి కారణంగా ఈ రోజు వరకు 'మడతపెట్టే' ఉంచేశాడు. కారణం.. అందరికీ తెలిసిందే.! కోరుట్ల నియోజకవర్గంలో 'గుడేటికాపు-రెడ్డి' సామాజికవర్గం చాలా 'ఖరీదైన ఓటు బ్యాంకు' కావడం చేత ..కేవలం ఒక్కడి కోసం వందలాది ఓట్లను పోగొట్టుకోలేక 'వారు' డబుల్ గేమ్ ప్లే చేస్తూ సమస్యను ఏళ్లకేళ్లు నానబెట్టేశారు.

**వారి వైఖరి ఎలా ఉంటుందటంటే.? ఎవరు వెళ్లినా సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి..మావోడొస్తుండు పని చేసిపెట్టండంటారు.! ఇక వారక్కడే..కట్టప్పలైపోతారు.మర్నాడు అవతలివారు మొర పెట్టుకుంటే వారికీ ఇదే టైప్ రెస్పాండ్. ఇరువర్గాల మధ్య 'సమస్య యధాతథం' ఇదీ వారి వైఖరి..'కఱ్ఱ విరగదు - పాము చావదు'.! సరిగ్గా 'నాగేశ్వర్' సమస్య ఇంతగా ముదరడానికి ప్రధాన కారణం 'చౌలమద్ది కుల పెద్దల'కు వీరి అండాదండాలు దొరకడమే అని 'బాధితుడి' మాటల్లో వినొచ్చు.**

### మరి.! పోలీసులు ఏం చేయలేరా.?

ఎందుకు చేయరాదు.! కచ్చితంగా చేయొచ్చు. ఎస్ఐ నుంచి మొదలుకుని ఎస్పీ వరకు ఎవ్వరు స్టాండై నిలిచినా.. రాజకీయ ఒత్తిడిలకు తలొంచకపోతే ఒక్కరోజులో ఈ సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం దొరుకుతుంది. స్విచ్ లన్నీ నియోజకవర్గ స్థాయి 'అధికార-అనధికార' పార్టీల చేతుల్లో ఉంటే పాపం.! పోలీసులు ఏం చేయగలరు.? వారు ప్రస్తుతం 'అడకత్తెరలో పోక చెక్కల' వలె నలిగిపోతున్నరు. ఇప్పటికైనా 'న్యాయాన్యాలన్నీ' తెలిసిన పోలీసులు సరిగ్గా 'పోలీస్ పవర్' చూపిస్తే 'అహం చూపిస్తున్న కులపెద్దల' తోకలు కత్తిరించి 'మెక్కిన కోటి రూపాయలు' కక్కించలేరా.?

### జువ్వాడిని కలిసిన విశ్వబ్రాహ్మణులు

తోటి కులస్తుడు.. రెండు పర్యాయాలు 'కోరుట్ల విశ్వబ్రాహ్మణ సంఘం' అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన 'వనతడుపుల నాగేశ్వరవరప్రసాద్' ఆత్మహత్యాయత్నం చేసి చావుబతుకుల మధ్య ఉన్నాడన్న సమాచారం విని తట్టుకోలేక వారూ ఉద్యమబాటను ఎంచుకున్నారు. ఆయన చావుకు ప్రేరేపించిన 'చౌలమద్ది' కుల పెద్దల పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటూనే.. అతని నుంచి కుల పెద్దలు తీసుకున్న 'రూ.కోటీ పదిహేడు లక్షలు' తిరిగి ఇప్పించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావుకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు.ఇప్పటికి కూడా 'కులపెద్దల్లో మార్పు' రాకపోతే..అన్ని మండలాల్లోని విశ్వబ్రాహ్మణ సంఘాలను కూడగట్టి ఉద్యమిస్తామని పేర్కొంటున్నారు.!

### ఇదంతా ఎందుకు? మానవీయ కోణంలో వారే తీసుకున్నవి రిటర్న్ చేయొచ్చు

'సూసైడ్ నోట్'లో బాధిత విలేకరి 'వనతడుపుల నాగేశ్వర వరప్రసాద్' రాసిన కుల పెద్దల పేర్లను.. పోలీసులు.. పిటిషన్ ఆధారంగా 'ఆత్మహత్య ప్రేరణ' సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయొచ్చు. భారతీయ శిక్షాస్మృతి లోని సెక్షన్లు:

**సెక్షన్ 503, 504, 506: కింద 'జర్నలిస్టు'లను బెదిరించినా..? అవమానించినా..? అసభ్యంగా మాట్లాడినా..? ఈ సెక్షన్లు ఉపయోగించబడతాయి. ఇదంతా ఎందుకు.? అనుకుంటే..100 మంది సభ్యులున్న 'గుడేటి కాపు'సంఘ సభ్యులు 'నాగేశ్వర్' తాను కొనుగోలు చేసిన 42 ఎకరాల భూమికి ఇచ్చిన 'బయాన' సొమ్ము అప్పుడు తలా 'లక్షరూపాయలు' పంచుకున్నారు. వాటినే ఎవరికి వారు తిరిగి అదే లక్ష రూపాయలు 'సచ్చినోడి పెళ్లికి.. ఇచ్చిందే కట్నం' అని ఇచ్చేయొచ్చు.! లేదూ ఎప్పట్లానే 'మా వెంట్రుక కూడా పీకలేవు' అన్న ధోరణిలోనే ఉంటామంటే..పరిణామాలు విషమించక తప్పవు.**

### రోడ్డెక్కనున్న 'జర్నలిస్టు సంఘాలు'

ఈ వివాదాస్పదమైన 'భూమిని' కొనుగోలు చేయడాని 'బ్రోకర్'గా వ్యవహరించిన 'రేగుంట రాజు(డిష్ రాజు).. సమస్య ముదరడానికి కారణమైన 'కులపెద్దలు' మహేష్ రెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మహేశ్ రెడ్డి, రామిరెడ్డి తదితర పెద్దల పేర్లను నాగేశ్వర్ తన 'సూసైడ్ నోట్' లో రాసి పెట్టారు. ఏ విధంగా భూమి కోసం ఇచ్చిన 'బయాన'.. చదును చేయడానికైన ఖర్చులు.. తిరిగిప్పిస్తామని తీసుకున్న 12 లక్షల రూపాయలు.. పెళ్లి కోసం తీసుకున్న రూ.5 లక్షలు తిరిగి ఇవ్వాలని 'జర్నలిస్టు సంఘాలు' తీవ్రంగా హెచ్చరించారు. లేని పక్షంలో 'ఆత్మహత్య ప్రేరణ' కింద..'జర్నలిస్టు'ను బెదిరించి.. అవమానించి.. భయపెట్టి.. దుర్భాషలాడిన' కేసుల కింద 'గుడేటి కాపు' కులపెద్దలు.. కుల సంఘం సభ్యులందరూ చట్ట ప్రకారం 'జైలుకు' వెళ్లకతప్పదని 'ఇండియన్ జర్నలిస్టు యూనియన్' నాయకులు సురేంద్ర కుమార్, గోపాల్ చారి, చీటీ శ్రీనివాస్ రావు.. స్థానిక 'మా ప్రెస్ క్లబ్' అధ్యక్షుడు లక్ష్మీరాజం హెచ్చరించారు. కాగా, ఈ ఉదంతం చినికి చినికి గాలి వానగా మారేట్టు ఉందని 'అడ్డాల' వద్ద చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో పోలీసులు ఇదివరకే 'వీడీసీ'ల ఆగడాలపై.. 'కులసంఘాల' దాష్టీకాలపై 'గుర్రుమీద' ఉన్నారు. అటు విశ్వబ్రాహ్మణ సంఘాలు.. ఇటు జర్నలిస్టు సంఘాలు రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడితే మాత్రం కారకులైన 'గుడేటికాపు' సంఘపోల్లు జైలుకు వెళ్లే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.!!

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
ఆదివారం
15 జూన్ 2025
హైదరాబాద్





# డబ్ల్యూటీసీ విజేతగా సౌతాఫ్రికా..

## 27 ఏళ్ల కల సాకారం.. 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు..

దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. శనివారం సౌతాఫ్రికా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా జట్టు క్రికెట్ ఏ ఫార్మాట్‌లోనైనా మొదటిసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇది మాత్రమే కాదు, సౌతాఫ్రికా జట్టు 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భోజన విరామానికి ముందే దక్షిణాఫ్రికా 5 వికెట్లకు 282 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐడెన్ మార్క్రామ్ 136 పరుగులు చేయగా, టెంబా బావుమా 66 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 218 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 138 పరుగులు చేసింది. ఇక్కడ కంగారూ జట్టు 74 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. లార్డ్స్‌లో జరిగిన నాల్గవ ఇన్నింగ్స్‌లో, మొత్తం 200ం పరుగుల లక్ష్యాన్ని 4 సార్లు మాత్రమే ఛేదించినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీని కారణంగా దక్షిణాఫ్రికాకు విజయం కొంచెం కష్టంగా అనిపించింది. సమస్య ఏమిటంటే, దక్షిణాఫ్రికా దీనికి ముందు 5 సార్లు మాత్రమే టెస్టుల్లో మొత్తం 250ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అది కూడా, చివరిసారిగా 2008 సంవత్సరంలో అలా చేసింది. కానీ, ఐడెన్ మార్క్రామ్, టెంబా బావుమా బ్యాటింగ్ చేసిన విధానం తర్వాత, దక్షిణాఫ్రికాకు ఎటువంటి ప్రతికూలతలు ఎదురుకాలేదు. దీంతో విజయానికి మార్గం సులభం అయింది. ఫలితంగా దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా మూడో రోజునే 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. దీనిలో టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్ మధ్య మూడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది. అయితే, నాల్గవ రోజు ఆట ప్రారంభమైనప్పుడు ఆ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల కనిపించలేదు. మూడవ రోజు 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన టెంబా బావుమా, నాల్గవ రోజు తన స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించగలిగాడు. పాట్ కమ్మిన్స్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. మూడవ వికెట్‌కు బావుమా, మార్క్రామ్ మధ్య మొత్తం 147 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్‌ల భాగస్వామ్యానికి బ్రేకులు పడొచ్చు. కానీ, బ్రేక్ అవ్వడానికి ముందే, వారిద్దరూ తమ పనిని పూర్తి చేశారు. తమ జట్టును విజయ ఢంకా మోగించి WTC టైటిల్‌ను కైవసం చేసుకునే స్థాయికి తీసుకువచ్చారు. మంచి విషయం ఏవి , బావుమా ఔట్ అయిన తర్వాత, మార్క్రామ్ ఒక చివరలో నిలిచి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. అయితే, మార్క్రామ్ అద్భుతమైన ఇన్నింగ్స్ విజయానికి 6 పరుగుల ముందు ముగిసింది. మార్క్రామ్ 136 పరుగులు చేశాడు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**సంక్షిప్త స్కోర్లు:**

ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్

సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్

ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్

సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 83.4 ఓవర్లలో 282/5

రెండు జట్ల ప్లేయింగ్-11

దక్షిణాఫ్రికా: టెంబా బావుమా (కెప్టెన్), ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రామ్, వియాన్ ముల్డర్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వేరియన్ (వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్‌గిడి.

ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్.




## మార్క్‌రమ్, బవుమా వల్లే ఓటమి

### ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్

ఎయిడెన్ మార్క్‌రమ్, టెంబా బవుమా అసాధారణ బ్యాటింగ్‌తోనే తాము ఓటమిపాలయ్యామని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా సౌతాఫ్రికాతో శనివారం ముగిసిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ గెలుపుతో సౌతాఫ్రికా 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను అందుకుంది. తమపై పడిన చోకర్స్ ముద్రను ఈ విజయంతో చెరిపేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ప్యాట్ కమిన్స్.. సౌతాఫ్రికా జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయానికి వారు పూర్తి అర్హులని కితాబిచ్చాడు. కొన్ని విషయాల్లో తమ జట్టు విఫలమైందని, మార్క్‌రమ్, బవుమా తమకు అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. 'పరిస్థితులు త్వరగా మారుతాయి. కానీ దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో చాలా వేగంగా పరిస్థితి మా చేయి ధాటిపోయింది. మేం కొన్ని విషయాల్లో మెరుగ్గా రాణించలేదు. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత ప్రత్యర్థిని త్వరగా ఔట్ చేయలేకపోయాం. నాలుగో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మా టాప్-7లో కొన్ని సమస్యలు ఉన్నాయి. గత రెండేళ్లుగా మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. తొలి రెండు రోజులు మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మేం ప్రతీది ప్రయత్నించాం. నాథన్ లయన్ బాగానే బౌలింగ్ చేశాడు. కానీ అతనికి వికెట్ దక్కలేదు. మార్క్‌రమ్, బవుమా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. సౌతాఫ్రికా జట్టు తమ సత్తా ఏంటో చాటి చెప్పింది. ఈ విజయానికి వారు పూర్తి అర్హులు. ఈ మ్యాచ్ అసాంతం వారు పట్టు వదల్లేదు. టెస్ట్ క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. ఫైనల్‌కు చేరడమే గొప్ప ఘనత. రెండేళ్ల పాటు సాగిన టోర్నీని షూటౌట్ తరహాలో ఒక్క మ్యాచ్‌తోనే ఫలితం తేల్చడం అద్భుతం. ఫలితం మాకు అనుకూలంగా లేదు. కానీ ఇదో గొప్ప వారం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

## సౌతాఫ్రికాపై కాసుల వర్షం..

ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను ఓడించింది. ఇది టోర్నమెంట్ మూడవ ఎడిషన్. 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియా టైటిల్‌ను గెలుచుకున్నాయి. రెండూ ఫైనల్‌లో భారత్‌ను ఓడించాయి. ఈసారి కంగారూ జట్టు టైటిల్‌ను కాపాడుకోవడానికి బరిలో నిలిచింది. కానీ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు, దక్షిణాఫ్రికా 1998 తర్వాత మొదటిసారి ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. అంతకుముందు చివరిసారి %×జజ% నాకౌట్ ట్రోఫీని గెలుచుకుంది. విజేతగా నిలిచినందుకు దక్షిణాఫ్రికాకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 30.78 కోట్లు) ఇచ్చారు. రన్నరప్ ఆస్ట్రేలియా 2.16 మిలియన్ డాలర్లతో (సుమారు రూ. 18.56 కోట్లు) సంతృప్తి చెందాల్సి వచ్చింది. భారత్ తొలిసారి ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. ఈసారి 1.44 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 12.13 కోట్లు) అందుకుంది. గత రెండు ఎడిషన్లతో పోలిస్తే 2023-25 ??ఎడిషన్ ప్రైజ్ మనీ భారీగా పెరిగింది. 2021, 2023లో మొత్తం ప్రైజ్ మనీ %వి%3.8 మిలియన్లు (సుమారు రూ. 32.49 కోట్లు). విజేతలు (న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) %వి%1.6 మిలియన్లు (సుమారు రూ. 13.68 కోట్లు), రన్నరప్ (భారతదేశం) రెండు సందర్భాలలోనూ %వి%0.8 మిలియన్లు (సుమారు రూ. 7.6 కోట్లు) అందుకున్నాయి. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ జూన్ 20న ప్రారంభమవుతుంది. శనివారం (జూన్ 14) ఫైనల్ ముగియడంతో కొత్త సీజన్ మొదలుకానుంది. ఈసారి మొదటి సిరీస్ భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతుంది. జూన్ 20 నుంచి 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండు జట్లు ఒకదానికొకటి తలపడతాయి.



## 29 ఏళ్ల కంగారుల కంచుకోటను బద్దలు

### లార్డ్స్‌లో ఐడెన్ మార్క్రామ్ అరుదైన రికార్డు




ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ ఐడెన్ మార్క్రమ్ సెంచరీ సాధించి, ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. కెప్టెన్ బవుమాతో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడిన మార్క్రమ్ 29 ఏళ్ల కరువును తీర్చేశాడు.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌లో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో మూడో రోజున అతను ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. ఇది మార్క్రామ్ టెస్ట్ కెరీర్‌లో ఎనిమిదో సెంచరీ. ఈ సెంచరీ ఇన్నింగ్స్‌లో, అతను టెంబా బావుమాతో కలిసి జట్టును విజయానికి దగ్గరగా తీసుకువచ్చాడు. దీంతో పాటు, అతను అనేక అద్భుతమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.ఐడెన్ మార్క్రమ్ కంటే ముందు, 1996 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై ఒక బ్యాట్స్‌మన్ సెంచరీ చేశాడు. ఆ సమయంలో శ్రీలంకకు చెందిన అరవింద డి సిల్వా ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా అనేక ఐసీసీ ఈవెంట్లలో ఫైనల్స్ ఆడింది. కానీ, ఒక్క సెంచరీ కూడా నమోదు కాలేదు. ఇప్పుడు 29 సంవత్సరాల తర్వాత, మార్క్రమ్ ఈ కరువును అంతం చేశాడు.లార్డ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన ఐదవ టూరింగ్ బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్. అతని ముందు, ఆస్ట్రేలియాకు చెందిన మైఖేల్ క్లార్క్ చివరిసారిగా 2009లో ఈ ఘనత సాధించాడు. ఈ విధంగా, 19 సంవత్సరాల తర్వాత, టూరింగ్ జట్టుకు చెందిన బ్యాట్స్‌మన్ లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. మార్క్రామ్, క్లార్క్ కాకుండా, వెస్టిండీస్‌కు చెందిన గోర్డాన్ గ్రీనిడ్జ్ (1984), రాయ్ ఫ్రెడరిక్స్ (1976), ఆస్ట్రేలియాకు చెందిన డాన్ బ్రాడ్‌మాన్ (1938), భారతదేశానికి చెందిన అజిత్ అగార్కర్ (2002) కూడా అలాంటి ఘనతను సాధించారు. ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఐడెన్ మార్క్రామ్ ఒక్క పరుగులేమీ చేయకుండానే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. లార్డ్స్‌లో ఈ ఘనత సాధించిన నాల్గవ ఓపెనర్ అతను. అతని కంటే ముందు, ఆస్ట్రేలియాకు చెందిన సిడ్నీ బార్న్స్ (1948), వెస్టిండీస్‌కు చెందిన రాయ్ ఫ్రెడరిక్స్ (1976), ఇంగ్లాండ్‌కు చెందిన మైఖేల్ వాఘన్ (2002) ఈ ఘనత సాధించారు. ఈ నలుగురూ మొదటి ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే ఔటయ్యారు. రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించారు.ఐడెన్ మార్క్రమ్ టెస్ట్ మ్యాచ్ నాల్గవ ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా మూడోసారి సెంచరీ చేయడం ద్వారా అద్భుతాలు చేశాడు. దీనితో, అతను హెర్బర్ట్ సట్‌క్లిఫ్, జియోఫ్రీ బాయ్‌కాట్, గోర్డాన్ గ్రీనిడ్జ్, గ్రాహం గూచ్‌లతో సమం అయ్యాడు. ఈ రికార్డు భారతదేశానికి చెందిన సునీల్ గవాస్కర్, దక్షిణాఫ్రికాకు చెందిన గ్రేమ్ స్మిత్ పేరిట ఉంది. వీరంతా నాల్గవ ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు సెంచరీ చేశారు. ఇంగ్లాండ్‌లో ఒకే టెస్ట్‌లో వికెట్ తీసి సెంచరీ చేసిన నాల్గవ దక్షిణాఫ్రికా ఆటగాడు ఐడెన్ మార్క్రామ్. అతని కంటే ముందు, 1935లో బ్రూస్ మిచెల్, 1965లో గ్రేమ్ పొల్లాక్, 1998, 2012లో జాక్వెస్ కాలిస్ ఈ ఘనత సాధించారు. లార్డ్స్‌లో తన సెంచరీతో ఐడెన్ మార్క్రమ్ ఐసీసీ ఫైనల్స్‌లో సెంచరీ చేసిన తొలి దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. 275 కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఛేదించే సమయంలో దక్షిణాఫ్రికా తరపున అతను సెంచరీ చేయడం ఇది మూడోసారి. మొత్తం మీద, ఈ విషయంలో గవాస్కర్, యూనస్ ఖాన్, రికీ పాంటింగ్ మాత్రమే అతని కంటే ముందున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..
8 హైదరాబాద్ ఆదివారం 15 జూన్ 2025




# లిప్‌లాక్‌లకు దూరం



**ఓ సినిమాలో అలా నటించినా.. ఎడిటింగ్‌లో కట్**

**అలనాటి హీరోయిన్ మధుబాల అంతరంగం**



'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్‌లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బంది పెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్‌ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైందని మధుబాల చెప్పారు. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్‌లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమాలు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్'లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్‌లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు.

# దర్శకుడిగా కమెడియన్



టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది.



# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే

**రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల**

ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రస్సింగ్ స్టైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.

# కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం

**హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్**

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు.పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే..ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు -ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు- చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి చిత్రబృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ లాంచ్‌తో సినిమాపై మరింత హైప్ పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.







# చిక్కుల్లో నటి కల్పిక

**మరో కేసు నమోదు**

ప్రముఖ సినీ నటి కల్పిక గణేష్ మీద రోజుకో వార్త పుట్టుకోస్తోంది. తాజాగా ఆమె పై మరో కేసు నమోదయింది. అసలు విషయంలోకి వెళితే.. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో అసభ్యకరమైన పదజాలం ఉపయోగించి తనను దూషించింది అంటూ బాధితురాలు కీర్తన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చింది. ఆ÷-లనైన్ అబ్యూజింగ్ తో పాటు వేధింపులకు కూడా పాల్పడినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపింది. ఇక సోషల్ మీడియాలో స్టేటస్ పెట్టు-కోవడంతో పాటు-, బాధితురాలికి మెసేజ్ పెట్టి కల్పిక చాలా వల్గర్‌గా మాట్లాడిందట. ఇన్ బాక్స్ మెసేజ్లను, స్టేటస్ పెట్టిన స్క్రీన్ షాట్‌లను పోలీసులకు బాధితురాలు కీర్తన చూపించింది. దీంతో హైదరాబాద్ సైబర్ క్రూమ్ పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకున్నారు.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# స్వదేశానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

## స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** అమెరికా-డల్లాస్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకాగా వీరిలో తాజా మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉన్నారు. దాదాపు 18 రోజుల పాటు సాగిన పర్యటన అనంతరం శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకల్లో పాల్గొనడంతో పాటు పలు ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రవాసీలతో సమావేశాలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కృషిని, సాధించిన రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి జరిపిన తీరును వివరించి, తిరిగి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ సర్కారే నని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో మీ వంతు పాత్ర, సహకారం అందించాలని కోరినట్లు కొప్పుల వెల్లడించారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర నాయకులు



వోరుగంటి రమణ రావు, ముత్యాల బలరాం రెడ్డి, మోహన్ రెడ్డి, ఎలేటి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహచలం జగన్, రాచూరి శ్రీధర్, చల్లూరి రామచంద్రం, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మాజీ సర్పంచ్ మారం జలేంధర్ రెడ్డి, మెతుకు స్వామి, అనుమండ్ల తిరుపతి, నాయకులు పడిదం వెంకటేష్, దేవి నళిని కాంత్, కూరపాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, మారం జగన్ మోహన్ రెడ్డి, గాధం భాస్కర్, చింతల తిరుపతి, మెరుగు జానీ, దేవి రాజేంధర్ తదితరులు ఉన్నారు.

# మెగా లోక్ అదాలత్‌లో మళ్లీ ఒక్కటైన దంపతులు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల కోర్టు ఆవరణంలో..జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కసుల పావని ఆధ్వర్యంలో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి హరిణి దంపతుల మధ్య రాజీ కుదుర్చడం ద్వారా వారు తిరిగి ఏకమయ్యారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ట్రెజరర్ చింతకింది ప్రేమ్, జాయింట్ కార్యదర్శి చిలివేరి రాజ శేఖర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనే సదానంద్ నేత తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# 23 సార్లు రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్నాడు



**నేటి సాక్షి,రామడుగు (పురాణం సంపత్) :** ఆపద ఉన్నదంటే చాలు ఏ సమయం అని చూడకుండా నేనున్నానంటూ వెల్లి రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచాడు.రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన విభూది రమేష్ గత కొద్ది నెలల నుండి ఆపదలో ఎవరు ఉన్నా సరే నేను ఉన్నానంటూ రక్తదానం చేసి తోటి యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఏకంగా 23 సార్లు రక్తదానం చేసి పలువురిచే శభాష్ అనిపించుకున్నాడు.ఈ సందర్భంగా శనివారం రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని నేటి సాక్షితో మాట్లాడుతూ.... ఇప్పటికే 23 సార్లు రక్తదానం చేశానని రక్తం ఇవ్వడం వల్ల ఏదో ప్రమాదం జరుగుతుందని కొంతమంది అపోహ పడుతున్నారని అన్నాడు.రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని,నాలాగా ఇతర యువకులు రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడిన వాళ్ళము అవుతామని అన్నాడు.

# భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ



**నేటి సాక్షి ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల, ( కోక్కుల వంశీ ) :**వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 14 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీ లే ర్ గ్రామం గ్రామ స్టేజి సమీపంలో ప్రభుత్వ మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ కావడం వల్ల వృధాగా వెళుతున్నాయి. మరికల్ మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో రైతురు వెళ్లే రహదారిలో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ కావడం పట్ల నీళ్లు వృధాగా రోడ్డుపైకి వెళుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని చూసిన జనాలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా లీకేజీలను సరిచేయాలని ప్రజలు మిషన్ భగీరథ అధికారులను కోరుతున్నారు.

# జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జర్నలిస్టు అరెస్టుకు నిరసనగా గా శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక తహశీల్ చౌరస్తాలో జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజె.జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇతెనాల్ ఫ్యాక్టరీ పై వాతావరణ కాలుష్యంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకత దృష్టిలో ఉంచుకొని హైదరాబాదుకు చెందిన జర్నలిస్టు రెహమాన్ రాసిన కథనంపై పోలీసులు కక్ష కట్టి అక్రమ కేసులు బనాయించి జర్నలిస్టుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా జర్నలిజాన్ని పత్రికలను అణచివేసి వేసే దిశగా పోలీసులు కుట్ర పన్ని రహమాన్ పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారు. జర్నలిస్ట్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసే వరకు నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో, టి.యు.డబ్ల్యూ.జె. ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొరపల్లి ప్రదీప్ కుమార్ లతో పాటు, పాత్రికేయులు సంపూర్ణ చారి, రాజేందర్ రెడ్డి, శ్రీధర్



రావు, అంజయ్య,సిరిసిల్ల వేణుగోపాల్,బి.రాజేష్, షఫీ, మారుతి, నారాయణరెడ్డి, హరికృష్ణ, హైదర్, సంబురాజి రెడ్డి, సామ మహేష్, ఇక్రముద్దీన్, గాజుల మహేష్, లు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపిక పోటీలు

## ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి-మండల విద్యాశాఖాధికారి ఎం.అనురాధ.

**నేటి సాక్షి, నల్లబెల్లి,జూన్ 14:** తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట.కరీంనగర్, అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాల కొరకు ది.18-06-2025 న నల్లబెల్లి మండలంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ లో గల క్రీడా మైదానంలో ఉదయం 9 గంటలకు స్పోర్ట్స్ స్కూల్ లో 4వ తరగతి ప్రవేశానికి సంబంధించిన నల్లబెల్లి మండల స్థాయిలో 9 అంశాలలో శారీరక సామర్థ్యానికి సంబంధించిన ఎంపిక పోటీలు బాల, బాలికలకు నిర్వహించబడును ఈ ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన వారు తేదీ 01-09-2016 నుండి- 31-8-2017 మధ్య జన్మించిన వారై ఉండి,4వ తరగతి చదువుతున్నవారు అర్హులు. ఆసక్తి కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల15 తేదీ సాయంత్రం 5 గంటల లోపు తప్పనిసరిగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని, అన్ని ధ్రువీకరణ పత్రాలతో ఈ పోటీలలో పాల్గొనాలని, మండల స్థాయిలో అత్యంత ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపబడునని, కావున ఈ అవకాశాన్ని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోరుతున్నామని నల్లబెల్లి మండల విద్యాశాఖాధికారి ఎమ్. అనురాధ తెలిపారు.



# ఏ క్లాస్ పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 14 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఎక్లాసుపూర్ గ్రామంలో పట్వారి రాములు ప్రథమ వర్థంతిలో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.హైదరాబాదులోని మలక్ పేట యశోద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ప్రాణి క్లినిక్ హైదరాబాద్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ బిపి, షుగర్, ఈసీజీ లాంటి పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేయడమే కాకుండా టాబ్లెట్లు, మందులు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా పట్వారి రాములు గ్రామ ప్రజలకు, ఆత్మకూర్ తాలూకాలోని ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పేద ప్రజల భూముల సమస్యలను, రెవిన్యూ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయడంలో పెత్తందారులకు వ్యతిరేకంగా నిలబడిన విషయాన్ని కూడా అందరు గుర్తు చేసుకున్నారు.ఈ మెడికల్ క్యాంపు పట్వారి రాములు కొడుకు డాక్టర్ సుధాకర్ బండారి, ప్రాణీ క్లినిక్ హైదరాబాద్ గారి చొరవతో ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ గజిటెడ్ హెడ్ మాస్టర్ ఎం సుదర్శన్, ఎం వెంకట్ రాములు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ లో రేషన్ దుకాణల ఆకస్మిక తనిఖీలు

## 14 క్వింటాలన్నర బియ్యం పట్టుకున్న హైదరాబాద్ ఎంపోర్స్మెంట్ అధికారులు

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 14 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో రేషన్ దుకాణాలను హైదరాబాద్ చెందిన ఎంపోర్స్మెంట్ అధికారుల ఆధ్వర్యం లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీల్లో మరికల్ మండల కేంద్రంలో ఒక రేషన్ డీలర్ షాప్ లో స్టాక్ ను బియ్యం ను పరిశీలించగా అట్టి దుకాణంలో 14 క్వింటాళ్ల నర బియ్యం పట్టుకున్నట్లు హైదరాబాదుకు చెందిన ఎంపోర్స్మెంటు నాగరాజు తెలిపారు. ఇట్టి 14 క్వింటాళ్ల నర బియ్యం పై పూర్తిస్థాయి-ంలో విచారణ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హైదరాబాద్కు చెందిన ఎంపోర్స్మెంట్ అధికారి నాగరాజు వివరించారు. పట్టుకున్న ఇట్టి బియ్యంను మండల స్థాయి రెవిన్యూ



అధికారులకు అప్పగించడం జరిగిందని ఆయన వివరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
15 జూన్ 2025


# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

## ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మాజీ ఎంపీ విశ్వనాథన్



**నేటి సాక్షి నారాయణపేట, జూన్ 14 :** నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులైన కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, మాజీ ఎంపీ విశ్వనాథన్ ,టీపీసీసీ నారాయణపేట జిల్లా అబ్జర్వర్లు వేణు గౌడ్, సంధ్య రెడ్డి,జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ ధారాసింగ్ నాయక్ నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు సుజేంద్ర శెట్టి పాల్గొన్నారు. ముందుగా గుజరాత్ లో విమానం పేలి చనిపోయిన వారందరికీ మౌనం పాటించి, ఈ యొక్క ముఖ్య కార్యక్రమాన్ని ఉద్దేశించుకొని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఖచ్చితంగా నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్స్ మరియు పి ఎస్ ఎస్ సి లు మొదలైనవన్నింటిని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ గెలవాలని విశ్వనాథన్ చెప్పడం జరిగింది. ఈనెల 20 లోపుగా డీసీసీ కార్యవర్గం,బ్లాక్, మండలాల అధ్యక్షులందరు కలిసి అబ్జర్వర్ల మరియు జిల్లా డిసిసి అధ్యక్షుడి పర్యవేక్షణలో ఉండి కార్యవర్గాన్ని పూర్తి చేయాలని విశ్వనాథన్ తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నారాయణపేట జిల్లా కేంద్రంలో మీటింగ్ నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏ ఎన్ యు ఐసేవాదళ్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు, బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు, సెల్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గం, ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

## పురపాలక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జూన్14: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రాపురం మండలం సి.రామాపురం డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ శాఖ మంత్రి గ్రీన్ అండ్ బ్యూటిఫికెషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మున్సిపల్ అధికారులు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, అలాగే 2014-19 సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారనీ 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని ఇంకనూ రాబోయే మూడు నెలలలో 35 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన తిరుపతి జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని వాళ్ళు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అయితే రోజుకు వారు 2700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందనీ, ఏవైతే మున్సిపాలిటీలలో రోజువారీగా క్లియర్ చేయవలసిన లెగసీకన్నా తక్కువ చేస్తున్నారో సమీక్షించినప్పుడు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కు రావడం జరిగింది తెలిపారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీ వారి తెలుపుతున్నారని, జనరేటర్ మీద చేపడుతున్నారని సమస్యను క్లియర్ చేయాలని తెలుపగా జెసి గారిని ఫాలో అప్ చేయాలని ఆదేశించామని, నాలుగైదు రోజుల్లో పవర్ కనెక్షన్ ఇస్తామని ఎస్ఈ %ఖజూంజూ౧ఎశ్రీ% తెలిపారని అన్నారు. ఈ లెగసి క్లియరెన్స్ కార్యక్రమంలో కృషి చేస్తున్న అధికారులందరినీ మరియు కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అందరిని అభినందిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలు కోరుకునేది ఏమంటే త్రాగడానికి స్వచ్ఛమైన నీరు, రోజువారిగా వచ్చే చెత్తను సాలిడ్ వేస్ట్ ను తొలగించడం, టాయిలెట్స్ నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ ను క్లియర్ చేయడం, వర్షాలు వస్తే నీటిని బయటకు పోయేలా చేయడం, చక్కటి రోడ్లు, డ్రెయిన్లు కావాలని ప్రతి పౌరుడు కోరుకుంటారని అన్నారు. పార్కులు, సెంటర్ డివైడర్లు, మంచి స్కూల్లు, హాస్టళ్లు కావాలని ప్రజలు కోరుకుంటారు అన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, నిన్న ఒక్కరోజే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ నెలలోనే మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.6000 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ 14000 రూపాయలు మూడు దఫాలుగా ఇచ్చే నేపథ్యంలో మొదటి దశ డబ్బును ఈ నెలలో ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని రెండు లక్షల 25 వేల మంది పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. నాణ్యమైన భోజనం అయిదు రూపాయలకే రుచికరంగా అందిస్తున్నామని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. రానున్న కాలంలో ఈ రాష్ట్రంలోని 240 అన్నా క్యాంటీన్లే కాకుండా మరిన్ని 70 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మనిషికి స్వచ్ఛమైన నీరు అందించాలని, పలు రకాల జబ్బులు కలుషితమైన నీరు నుంచి వస్తాయని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కొళాయి ద్వారా అందించే అభివృద్ధి స్కీం ఏషియన్ ఇన్వెస్ట్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం 5350 కోట్ల కార్యక్రమం 2019 సంవత్సరం 70 శాతం కేంద్రం, 30% రాష్ట్రం వాటా ఉంటుందని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్ఛాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరుతో అన్ని కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, తిరుపతి జిల్లాలోని రామచంద్రాపురం మండలం సి.రామాపురం డంపింగ్ యార్డ్ ను పరిశీలించుటకు మునిసిపల్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా పరిశీలించుటకు వచ్చారని మొన్ననే ఢిల్లీలో వేస్ట్ మేనేజ్మెంట్ పై పరిశీలించి అధికారులతో మాట్లాడి మన రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవకాశాలపై పరిశీలిస్తున్నారని తెలిపారు. సి.రామాపురం డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమ-రయ్యు, మునిసిపల్ ఇంజనీర్ గోమతి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా డిసిసిలో గిరిజన బిడ్డకు అవకాశం ఇవ్వాలి

## బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్

**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లాల్లో జరుగుతున్న డిసిసి అధ్యక్షా పదవిలో గిరిజన బిడ్డకు అవకాశం ఇవ్వాలి కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం పనిచేసినటువంటి గిరిజన నాయకులను వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలి, ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా కూడా కాంగ్రెస్ పార్టీ బ్రతుకు కోసం ఎన్నో అవమానాలు పడ్డ గిరిజన నాయకుడు మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ కు డిసిసి లో ప్రధానోత్తం ఇవ్వాలని వనపర్తి జిల్లా శాసనసభ్యులను కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ ఎక్కడ చూసినా కూడా గిరిజన బిడ్డలకు ప్రతినిత్యం లేదు. వనపర్తి జిల్లా మార్కెట్ చైర్మన్గా అదేవిధంగా వైస్ చైర్మన్ గా మున్సిపల్ చైర్మన్ గా వివిధ వర్గాలను నియమించిన వనపర్తి జిల్లాలో లంబాడ బిడ్డల లను ఎప్పుడు కూడా జిల్లా స్థాయిలో అవకాశం ఇవ్వలేదు. ప్రజా ప్రభుత్వము ప్రజారాజ్యంలో అన్నా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పేద బిడ్డలను పార్టీ కోసం కష్టపడ్డా నాయకులను పదవి ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ మీనాక్షి నటరాజ్ ఎవరైతే కాంగ్రెస్ పార్టీ కోసం అనునిత్యం కష్టపడినటువంటి నాయకులను కచ్చితంగా జిల్లా స్థాయిలో తీసుకోవాలని, ఇక్కడ ఉన్న వనపర్తి శాసనసభ్యులు మేఘ రెడ్డి కూడా గిరిజన బిడ్డను గుర్తించి మాజీ ఎంపీటీసీ కండేస్తేడ్ జడ్పిటిసి మాజీ ఎంపీపీ అయినా బంజారా బిడ్డ శంకర్ నాయక్ ని డిసిసి లో అవకాశం ఇవ్వాలని కోరిన శివనాయక్ లేని ఎడల ఢిల్లీ గడ్డపై బంజారా బిడ్డలు ఆత్మ గౌరవాన్ని బంజారా బిడ్డల గొంతుకను వినిపిస్తామని శివ నాయక్ కోరారు...



# చురుకుగా కొనసాగుతున్న మొరం పనులు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 14 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణంలో మొరం పనులు చెరుకుగా కొనసాగుతున్నాయి. ఇట్టి మొరం పనులను నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా రహదారులను మరమ్మతు పనులు చేపట్టడం జరిగింది.

# 16,17 తేదీలలో మారమ్మ జాతర



**నేటి సాక్షి, కోటపల్లి :** కోటపల్లి మండలంలోని నక్కల పల్లి గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవం అయిన మారమ్మా , సడువలమ్మ జాతరను ఈనెల 16, 17 తేదీలలో నిర్వహించనున్నట్లు పూజారి వెంకక్కపంగిడి లచ్చక్క తెలిపారు.ప్రతి ఏటా వర్షాకాలం మొదలైన తర్వాత సాంప్రదాయ బద్దంగా ఆదివాసీలు దేవతలను ఆట పాటలతో గోదావరి వరకు నడుచుకుంటూ వెళ్లి పుణ్య స్నానం ఆచరించి వస్తారు. ఆ తర్వాత జాతర మొదలవుతుందని, సోమవారం రోజున బోనాలు , ఆట పాట ,మంగళవారం రోజున రథయాత్ర ఉంటుందనీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లబ్ధిదారులకు ప్రోసీడింగ్ పత్రాల పంపిణీ



**నేటి సాక్షి, బెజ్జంకి:** పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా, శనివారం గాగిల్లాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ప్రోసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ పాల్గొని పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, మానకొండూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపల్లి శంకర్, మాజీ సర్పంచ్ పులి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొమ్మరవేణి సంతోష్, కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాస్, తూముల సంతోష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో సర్జికల్ షాప్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు, మానాల మోహన్ రెడ్డి



**నేటి సాక్షి, కోరుట్ల అర్బన్ (వీఆర్ ధర్మేంద్ర):** కోరుట్ల పట్టణ జాన్సీ రోడ్డు లో కొత్తపల్లి రంజిత్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి నూతన మెడికల్ అండ్ సర్జికల్ షాప్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు ఈసందర్భంగా నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు మానాల మోహన్ రెడ్డి లను శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
11
ఆదివారం
15 జూన్ 2025

# బీదవారికి మొండిచేయి చూయిస్తారా..?

- ఇందిరమ్మ ఇళ్లలో చేతివాటం.
- చోటా నాయకులకు ఇందిరమ్మ ఇల్లు
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** గత మూడు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వ్యవహారం పరిశీలించిన ఐక్యవేదిక. శనివారం మున్సిపాలిటీ దగ్గరికి వెళ్లి అక్కడ వార్డ్ వైస్ గా ఉన్న లిస్టులను పరిశీలించి చూడగా లబ్ధిదారుల కంటే ఎక్కువగా. కొందరి మాజీ ప్రజా ప్రతినిధులు, అలాగే రాబోవు ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులమని చెప్పుకుంటున్న వారూ వారి కుటుంబాల పేరు మీద వచ్చినట్టుగా తేలింది. కొందరి నాయకుల భార్యలకు, వారి తల్లి పేరు మీద, కొందరి కుమార్తెల పేరుమీద వచ్చినట్లుగా గుర్తించిన ఐక్యవేదిక .నిరుపేదలకు ఇవ్వకుండా తెల్ల బట్టలు వేసుకుని వనపర్తిని ఏలుతున్న కొందరు ప్రజా ప్రతినిధుల కుటుంబాలకు ఇల్లు కేటాయించడం ప్రతి ఒక్కరూ ఖండించదగ్గ విషయమే. ఒక మాజీ చైర్మెన్ వార్డులో కోటీశ్వరునికి ఇల్లు వచ్చిన విషయం చూస్తే అందరూ ముక్కున వేలు వేసుకుంటారు. ఎమ్మెల్యే పైరవీ దారులకు పైసలు ఇవ్వద్దని చెప్తున్నారు స్వాగతిస్తున్నాం. కానీ ఇక్కడ పైరవిదారులే ఇల్లు రాసుకున్నారు అని తెలుస్తుంది. అలాగే పలు వార్డుల్లో ఇంకా గుడిసెలో ఉన్న ఇల్లు లేని, లబ్ధి పొందని పేదవారు, కార్మిక కర్షకులు చాలామంది ఉన్నారు.వారికి ఈ ఇందిరమ్మ ఇల్లు కేటాయించండి, పట్టణంలో గ్రామాలలో ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులను గుర్తించి కలెక్టర్ వెంటనే స్పందించి వారికి తగు న్యాయం చేయగలరని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఇందిరమ్మ ఇళ్ల లిస్టులో నిజమైన లబ్ధిదారులను గుర్తించి లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నాము. నిజమైన లబ్ధిదారులకు కేటాయించండి. కొందరి నాయకులకు ఇండ్లు, భూములు, ఉండి కూడా వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినవి కనుక వారిని గుర్తించి ఆ లిస్టు నుండి తొలగించ వలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. ఈ అవినీతికి ఆజ్యం పోసింది ఎవరో తెలుసుకొని వారిని కూడా శిక్షించాలని కలెక్టర్ ని కోరుతున్నాం. లేనియెడల త్వరలో కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేయడానికి అన్ని పార్టీలను సమయత్తం చేస్తామని ఐక్యవేదిక హెచ్చరిస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ఈ ఎంపిక లో ఉన్న వారికి ఓటు వేయాలా లేదా ప్రజలు నిర్ణయించుకోవాలి. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు, రామస్వామి, కురుమూర్తి, రాఘవేందర్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో టిప్పర్‌ల పట్టివేత

- మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో -02 టిప్పర్ లు
- ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 03 టిప్పర్ లు
- మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 02 టిప్పర్ లు



**నేటిసాక్షి, నారాయణపేట, జూన్ 14 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనిలి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్/ మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 02 టిప్పర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి 1) చాకలి శివకుమార్ s/o వెంకటప్ప డ్రైవర్ మరియు ఓనర్, జాజాపూర్ గ్రామం, నారాయణపేట. 2) మన్నె రమేష్ s/o నారాయణ, డ్రైవర్/ ఓనరు జాజాపూర్ గ్రామం, నారాయణపేట.చెందిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మరికల్ ఎస్సై రాము తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోలి మూడు టిప్పర్లలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 1) డ్రైవర్ చాకలి నరేష్ %o/శీ% వెంకటయ్య, తిప్రస్పల్లి. ఓనర్. అరుణ్ s/o వెంకట్ రాములు. జాజాపూర్, నారాయణపేట. 2) డ్రైవర్ తిమ్మప్ప s/o సోమప్ప, మాగనూరు. ఓనర్ మహేష్ గౌడ్ s/o రాజప్ప, నేరేడ్గం. 3) డ్రైవర్ నాగరాజు s/o నాగప్ప, శక్తి నగర్, రైచూర్. ఓనర్. వేణుగోపాల్ రెడ్డి s/o శ్రీనివాస్ రెడ్డి, మాగనూరు. డ్రైవర్, ఓనర్లపై ధన్వాడ ఎస్సై రాజశేఖర్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోలి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను టాస్క్ ఫోర్స్, మాగనూరు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 1) డ్రైవర్ రమేష్ మరియు ఓనర్ వినోద్ కుమార్ లపై కేసు నమోదు. 2) డ్రైవర్ రాము s/o నరసింహులు వర్కూర్ గ్రామం మాగనూరు మండలం. ఓనర్... లింగప్ప సన్నాఫ్ పెద్ద లింగప్ప వర్కురు గ్రామం మాగనూరు మండలం. చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని మాగనూరు ఎస్సై తెలిపారు.

# ఆరు మాసాలకే మూలనపడ్డ హామీలు

- పేరుకే 500 లకు సబ్సిడీ సిలిండర్.. ఖాతాదారులకు జమ కాని సబ్సిడీ
- ఉచిత ఆర్టీసీ మహిళలు చెయ్యతీతే ఆగుతలేదు.
- బిజెపి నాయకులు కిషన్ నాయక్



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** తెలంగాణ రాష్ట్రంలో 2023 వ సంవత్సరంలో ఎన్నికల ముందు 6 గ్యారంటీలను చెప్పి ఇచ్చిన ఆరు నెలలకే మూలన పడవేస్తున్న వైనం తెలంగాణలో కనిపిస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకుడు కిషన్ నాయక్ ఒక ప్రకటనలో స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నుండి తొమ్మిది నెలల తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరుస్తామంటూ ఒక్కొక్క పథకాన్ని ప్రారంభిస్తూ కాలం వెలదీస్తూ ముందు ఇచ్చిన పథకాలను మూలన పడవేస్తూ, ఆరు మాసాలకే ఇచ్చిన పథకాలకు పాతర వేస్తూ కొత్త తెర లేపుతున్నారని వారన్నారు. పేరుకే 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్లు.. ఖాతాదారులకు జామకాని సబ్సిడీ,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలలో ఒకటి 500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని గత రెండు నెలల నుండి గ్యాస్ సిలిండర్ కొన్న ఖాతాదారులకు వారి ఖాతాలలో సబ్సిడీ జమ కావడం లేదని మహిళలు మండిపడుతున్న వైనం,తెలంగాణ రాష్ట్రంలో స్పష్టంగా కనిపిస్తుందని వారు హెచ్చరించారు. మహిళలు నాయకులకు ఒక చెవిలో సిలిండర్ సబ్సిడీ ఖాతాలలో జమ కావడం లేదని నిలదీస్తుంటే ఏమి విననట్టుగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని నాయకులు వాకాబు పలుకుతున్నారు.సబ్సిడీ సిలిండర్ కావాలంటే ఇందిరమ్మ ఇల్లు వదులుకోవాల్సిందే అని హుకుం జారి చేస్తు నేతలు తప్పించుకు వెళుతున్న వైనం పలుచోట్ల కనిపిస్తుంది అని వారన్నారు.

**ఉచిత ఆర్టీసీ మహిళలు చెయ్యి ఎత్తితే ఆగుతలేదు...!!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో మరొక గ్యారెంటీ మహిళలు పోరుగురుకు వెళ్లాలని రహదారులపై గంటల తరబడి నిరీక్షించి 40 నిమిషాలకో, గంటకో వచ్చిన ఆర్టీసీ బస్సును ఆపమని చెయ్యి ఎత్తితే బస్సును ఆపకుండా వెళ్తున్నారని కాంగ్రెస్ నేతలకు (నాయకులకు) చెబితే విని విననట్టుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరిన్ని పథకాలు అమలు చేస్తుంది. ముందుగా స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని మొఖం చాటస్తున్న దుస్థితి రాష్ట్రము లో ప్రజలకు బగ్గానే కన్పిస్తుంది అని వారు తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగులకు యువతకు ఆసరాగా ఉండేందుకు సబ్సిడీ లోన్లు అందజేస్తామని రాజీవ్ యువ వికాస కమిటీకె తెలియకుండా ఒక లక్ష రూపాయలు అందజేస్తూ ఓ నలుగురు సరి చేసుకోవాలని ఇప్పించడం హాస్యస్పదంగా మారిందని, ఏమి చెప్పలేని దీనస్థితిలో యువత మండిపడుతుందని వారు మండిపడ్డారు.

**రేషన్ బియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే వట్టి మాటలు వల్కపోస్తున్న కాంగ్రెస్...!!**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలు ఇబ్బందులకు గురికాకూడదని ఉచితంగా సమయాన్ని పంపిణీ చేస్తుంటే వట్టి మాటలు వల్కపోస్తూ, సన్న బియ్యం మేము అందజేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు ఎగిరి గంతులు వేస్తున్న ప్రభుత్వాన్ని ఇక్కడే చూస్తున్నామని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారని, ఇలాంటి దుస్థితి ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన చేయకూడదని వారు అన్నారు. నాయకులతో మెప్పు పొందేందుకే ఇలాంటి తప్పుడు వాగ్దానాలతో కాలం వెలదీస్తున్నారని వారు సూచించారు.

# ప్రభుత్వం దృష్టికి భూ సమస్యను తీసుకెళ్తా: కేఎల్ఆర్

- దళిత రైతులతో కిచ్చెన్న భేటీ
- రెవెన్యూ అధికారులతో మాట్లాడిన కాంగ్రెస్ నేత



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ కార్యాలయంలో..కొంగరకుర్దు దళిత రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో కలిసి తమ గోడును కిచ్చెన్నకు వివరించారు.సర్వేనంబర్ 73లో 43ఎకరాల ప్రభుత్వ భూమిని దళితులు 7దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే 2009లో హౌసింగ్ బోర్డుకు ఈ భూమిని కేటాయించారని ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకునేందుకు రావటంతో రైతులు అవాక్కైయ్యారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. తమకు ఇచ్చే పరిహారం చెప్పకుండా భూమిని తీసుకోవద్దంటూ కేఎల్ఆర్ కు రైతులు, మహిళలు విజ్ఞప్తి చేశారు.కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తప్పుడు సర్వేనంబర్ తో అగ్రిమెంట్లు చేసుకోవటం జరిగిందని తమకు సంబంధం లేదని లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమస్యపై వెంటనే ఆర్డీవోతో మాట్లాడి... అన్ని వివరాలు తెలుసుకున్నారు కిచ్చెన్న.కొంగరకుర్దు రైతుల సమస్యను ప్రభుత్వం, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రావిర్యాల కాంగ్రెస్ నాయకులు సహా రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రోట వైరస్ వ్యాక్సిన్ ప్రారంభించిన డి.ఎం.అండ్.హెచ్. ఓ.డాక్టర్.సాంబశివరావు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో రోట వైరస్ వ్యాక్సిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎం.అండ్.హెచ్.ఓ. మాట్లాడుతూ..నోటి ద్వారా ఇచ్చే ఒక రోటా వైరస్ వ్యాక్సిన్ ఒక్క వాయల్లో 2 డోసేస్ ఉంటాయని బిడ్డ పుట్టిన 6,10,14 వారాల వయసులో ఈ వ్యాక్సిన్ ఇస్తారనీ,తీవ్ర నీళ్ల విరేచనాలు వాంతులు జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన బరువు తగ్గడం లాంటి వాటిని నిరోధించడం కోసం రోటావైరస్ వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ శనివారం నుండి ప్రారంభించామని తెలిపినారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనలతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ. డాక్టర్.ఐ.ప్రకాష్, దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భరత్ కుమార్, విద్యాసాగర్, సీసీ నాగరాజు, ఏ.ఎన్.ఎం.లు జ్యోతి, నిహారిక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి మాల మహానాడు ఘన స్వాగతం



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా రంగధాంపల్లి లోని అమరవీరుల స్మారక స్తూపం వద్ద శనివారం నాడు రాష్ట్ర కార్మిక, న్యాయశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని జాతీయ మాల మహానాడు పక్షాన ఘనంగా సన్మానించారు. మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రికి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎలుక దేవయ్య, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర నేతలు కరికె భీమసేన, డీబీఎఫ్ శంకర్, జిల్లా నాయకులు అల్లిబిల్లి నరసింహారావు, గుడిమళ్ల సత్తయ్య, అరుట్ల బాలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సఖి లీగల్ అడ్వైజర్ అనూష**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి, దేవన్నపేట్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సఖి లీగల్ అడ్వైజర్ అనూష ముఖ్య అతిథిగా హాజరయ్యారు సఖి వన్ స్టాప్ సెంటర్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని ఐదు రకాల సేవలు కౌన్సిలింగ్ సహాయం, న్యాయ, వైద్య, పోలీస్, తాత్కాలిక వసతి సేవల గురించి వివరించారు సఖి సెంటర్ 24 గంటలు పని చేస్తుందని సమస్య ఉన్న మహిళలు 181 మహిళ హెల్ప్ లైన్, చైల్డ్ లైన్ నెంబర్ 1098, 0870-2452112, 7382983088 అను నెంబర్లకు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో కుమార్, సీసీలు, సఖి కేసు వర్కర్ భారతి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడాకారిణికి అరుదైన గౌరవం




**నేటి సాక్షి, బెజ్జంకి:** 2025 జూలై 14 నుంచి 20 వరకు చైనా జియాన్ నగరంలో జరగనున్న ఆసియా కప్ ఉమెన్స్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కోసం భారత జట్టులో హైదరాబాద్‌కు చెందిన చెపుర్వ ప్రవళిక ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మినిస్టర్ క్వార్టర్స్‌లో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ నుండి భారత మహిళా జట్టుకు ఎంపికైన క్రీడాకారిణిగా ప్రవళిక రాష్ట్ర గౌరవాన్ని పెంచిందని మంత్రి పేర్కొన్నారు. “చెపుర్వ ప్రవళిక ప్రతిభ, పట్టుదల అభినందనీయం. ఆసియా కప్ పోటీల్లో ఆమె మంచి ప్రదర్శన ఇవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ప్రవళిక జూన్ 20 నుండి 25 వరకు శ్రీనగర్లో జరగనున్న ప్రత్యేక కోచింగ్ క్యాంప్‌లో పాల్గొననున్నారు. సాఫ్ట్‌బాల్ రంగంలో తెలంగాణ నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన మహిళా క్రీడాకారిణిగా ప్రవళిక బాగా రాణించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
15 జూన్ 2025


# రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు

- ప్రజల ఇబ్బందులను వెంటనే అరికట్టాలి.
- సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జె. రమేష్




**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి లో రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని వెంటనే అరికట్టాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జె. రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రేషన్ షాపులను సందర్శించారు. బండారు నగర్ రేషన్ షాప్ లో బియ్యం పంపిణీని పరిశీలించి, వినియోగదారులతో ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు సక్రమంగా బియ్యం సరఫరా చేయక పలు దుకాణాలు మూతపడ్డాయన్నారు. రేషన్ కార్డులు పట్టుకొని ప్రజలు బియ్యం కోసం కాళ్ళ అరిగేలా తిరుగుతున్నారన్నారు. స్టాక్ ఉన్నచోట గంటలతరబడి క్యూలో నిలబడి చివరికి స్టాక్ లేకపోవడంతో బాధతో ఇంటికి వెళ్తున్నారన్నారు. రేషన్ షాప్ లో క్యూలో చివర ఉన్నవారికి ఈరోజు రేషన్ దొరకలేదన్నారు స్టాక్ వస్తే మళ్లీ పంపిణీ చేస్తామని డీలరు చెప్పారన్నారు. జూన్ జూలై ఆగస్టు మూడు నెలల స్టాకు ఒకేసారి పంపిణీతో ఒక్కొక్కరికి ఇచ్చేందుకు 15 నుంచి 20 నిమిషాలు పడుతోందన్నారు. తగినంత స్టాక్ రేషన్ షాప్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాక బియ్యం పంపిణీలో స్టాక్ పాయింట్ నుంచి డీలర్ వరకు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. 50 కిలోల బియ్యం ఖాళీ బస్తా బరువు 568 గ్రాములు ఉంటుందని అధికారులు చెబుతున్నారన్నారు. ఖాళీ బస్తా బరువు పోను 50 కిలోల నెట్ బియ్యం సంచిలో ఉండాలన్నారు. కానీ స్టాక్ పాయింట్ల నుంచి సరఫరా చేస్తున్న కొన్ని బియ్యం బస్తాల్లో 44 నుంచి 48 కిలోల బియ్యమే ఉంటున్నాయని డీలర్లు చెబుతున్నారన్నారు. పంపిణీలో ఆ తరుగును భర్తీ చేసుకునేందుకు డీలర్లు ప్రతి కార్డు హోల్డర్ కు అరకిలో ఆ పైగా బియ్యం తక్కువ ఇస్తున్నారన్నారు. చివరకు వినియోగదారుడే నష్టపోతున్నారన్నారు. రేషన్ షాప్ లలో కొందరికి ఈరోజు నాణ్యతలేని బియ్యం ఇచ్చారన్నారు. ఈ అవకతవకలపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలన్నారు. ఈ నెల వరకు జారీ అయిన అన్ని కొత్త రేషన్ కార్డులకు కూడా బియ్యం ఇవ్వాలన్నారు. రేషన్ షాపుల్లో 18 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ పంపిణీలో అవకతవకలు అరికట్టి, పంపిణీ ఇబ్బందులు తీర్చకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

## రజక సంగం జిల్లా అధ్యక్షులు దేవరకొండ విజయ్



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** ఘనపురం మండలం లో రజక సంగం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల యందు రజక నాయకుల కుంచరపు శ్రీనివాసులు అధ్యక్షతన హాలో రజక చలో హైదరాబాద్ మహా ధర్నా కరపత్రం విడుదల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జూన్ 17 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే రజక వృత్తిదారుల ధర్నా కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో రజక వృత్తి దారుల సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల ఉచిత విద్యుత్తు పథకం పెండింగ్ (బకాయిలు) కరెంటు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంట్లోళ్ళ వేధింపులను ఆపాలని, అధిక బిల్లులను రద్దు చేయాలని అన్నారు, ఈ పథకాన్ని కేటగిరీ ఎల్టీ -2 నుండి ఎల్టీ -4 కేటగిరీకి మార్చాలని అలాగే మున్సిపాలిటీ ,మండల కేంద్రాలలో మోడ్రన్ దోభీఘాట్లు నిర్మించాలని, విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాట్లాడుతూ, రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. . కానీ గత సంవత్సర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించటం లేదు. అట్టి పెండింగ్ బిల్లులు వేలాదిగా పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో తక్షణమే బిల్లులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు. కనుక రాష్ట్రంలోని ఉన్న అన్ని గ్రామాలలో కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. నేడు సరాసరిగా ఒక్కొక్క వృత్తి దారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు బిల్లులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి (జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని కోరారు, బిల్లులు మాఫీ చెయ్యాలని,జూన్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ మహాధర్నా రాష్ట్ర కమిటీ అద్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కావున ఈ ధర్నా కు జిల్లా లోని అన్ని గ్రామాల రజకులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ,పెద్దపురం తిరుపతయ్య, దేవరకొండ బాలస్వామి, కుంచరపు బాలస్వామి, పెద్దాపురం శ్రీనివాసులు, కుంచరపు , శ్రీనివాసులు, రమేష్, శివ, పెంటమ్మా , ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్!

## వామపక్ష పౌర,ప్రజాసంఘాల నాయకులు




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :**శనివారం రాయచోటి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శిఆర్. రవిశంకర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను అంబానీ అదా నీ లాంటి కార్పొరేట్లకు దోచిపెట్టడానికి ఆపరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది అడవుల్లో ఉన్న ఆదివాసీలను బలవంతంగా ఖాళీ చేపించి లేదా వారిని చంపి అక్కడ ఉన్న ఖనిజాన్ని తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పథకాలు పథకం ప్రకారం మానవహరనానికి పాల్పడుతుంది ఆదివాసీలకు గిరిజనులకు బహుజన సమాజానికి అండగా ఉన్నటువంటి మావోయిస్టు పార్టీని అంతమొందించడానికి దేశ సైన్యంతో మరియు పోలీసులతో బాంబుల వర్షం కురిపిస్తుంది ఈ విధంగా చేయడం చాలా అమానుషం, మావోయిస్టులతో వెంటనే శాంతి ్ర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం దేశవ్యాప్తంగా తన రాజకీయ స్వలాభావం కోసం ,అధికారం కోసము ప్రత్యర్థి రాజకీయ నాయకులపై అనేకమైన అక్రమ కేసులు బనాయించి జైలలోకి పంపుతున్నారు అంతేగాక ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుపరుస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడు-స్తూ ఈ దేశ సంపదను కాపాడుతున్న మూలవాసులైన ఆదివాసీలను వారికి అండగా ఉన్న మావోయిస్టులను కూంబింగల పేరుతో అడవులపై డ్రోన్లతోనూ బాంబుదాడులు చేస్తూ తన దేశ ప్రజలపైనే యుద్ధం చేయడం అనాగరికమని పేర్కొన్నారు. వెంటనే ఆదివాసీల తోనూ మావోయిస్టు పార్టీతోను శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సమాఖ్య నాయకులు విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసి నివాస ప్రాంతాలలో ఉన్న మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు అని చూడకుండా వారిపై హత్యలు మహిళలపై అత్యాచారాలు చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారు ఇది మానవ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. అంబేద్కర్ సంగం నాయకులు చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని తూర్పు పొడుస్తూ మనస్మృతిని ప్రవేశపెట్టడానికి మనస్మృతి పేరిట బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ఆలోచనతో ఈ విధంగా బహుజనులైన పేద వర్గాలపై దాడులు చేయడం ఆక్షేపనీయమన్నారు. అంబేద్కర్ సేన నాయకులు పల్లం తాతయ్య మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాలలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలంటే షెడ్యూల్ 5, పైసా చట్టాన్ని అమలు పరచాలని అలాగే దండ కారణ్యంలో ఆవహించి ఉన్న సైన్యాన్ని వెంటనే అడవుల నుండి వెనక్కి రప్పించి శాంతియుత వాతావరణాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు శంకర్ నాయక్ ఎరుకల హక్కుల సంఘం నాయకులు సహదేవుడు,బీసీ నాయకులు అందేలా రమణ, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం .రవిశంకర్ సిపిఎం నాయకులు రామాంజులు బసిరెడ్డి మాధవయ్య నరసింహడీసీ వెంకటయ్య రెడ్డెయ్య ఈశ్వరయ్య రామచంద్ర వెంకటరమణ ప్రజాతంత్ర వాదులు నాగార్జున శివన్న సిద్దేశ్వర లు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# రక్త దాతలందరూ ప్రాణదాతలే -కలెక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** రక్త దాతలందరూ ప్రాణదాతలని, ఇది సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్త హీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, ఐఎం ఏ, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని అన్నారు. రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్త దానం చేసిన 52 మంది డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ లకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ సాంబశివరావు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ మహమ్మద్, ట్రెజరర్ డాక్టర్ శిరీష్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ గ్రామ కమిటీలను వెంటనే పూర్తి చేయాలి



**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ నాయకుడు కొత్తూరి శంకర్ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ కల్లేపల్లి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ నక్క గంగాధర్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బహుజన సమాజ్ పార్టీ గ్రామ కమిటీలను పూర్తిచేయాలని, మండల నాయకులకు సూచించారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలని దానిని అమలు చేసేందుకు దేశంలో ఒకే ఒక్క పార్టీ బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతి ఒక్కరే అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ను దర్శించుకున్న శివా యాదవ్

## ఆలయానికి 15 వేలు విరాళం అందజేత



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ చిగురువాడ పంచాయతీ దిగువపల్లిలో శనివారం జరిగిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. గ్రామస్తులు బాణాసంచి పేల్చి, డప్పుల మోతల నడుమ చిగురువాడకు చెందిన సీనియర్ నాయకులు వార్తాల శివా యాదవ్, ఎక్స్ ఎంపీటీసీ టిడిపి నాయకులు శ్రీనివాసులు యాదవ్ అమ్మవారికి సారే సమర్పించారు. అనంతరం వార్తల శివ యాదవ్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, దుస్సాలువతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయానికి శివ యాదవ్ 15 వేల రూపాయల నగదును విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా శివా యాదవ్ మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి గెలుపు కోసం. మొక్కిన మొక్కు తీర్చుకోవడం జరిగిందని,ఇకపై కూడా ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ అందిస్తానని,గ్రామ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురువాడ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు నాగరాజ్ యాదవ్, కిష్టయ్య, వెంకటరమణ యాదవ్, మురళి యాదవ్, భాస్కర్ యాదవ్, నరేంద్ర యాదవ్ ,బాబి ,రఫీ, రుద్రయ్య, మునుస్వామి యాదవ్, చెంచురామయ్య, సాయి యాదవ్, మాధవయ్య, దిలీప్, నాగరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు జాతర వేడుకలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెగడపల్లి నూతన ఎస్ఐ గా కిరణ్ కుమార్




**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** మండల ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఎస్సై కిరణ్ కుమార్ సూచించారు. మండల నూతన ఎస్సై గా కిరణ్ కుమార్ శని వారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్బంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలు శాంతియుతంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసిన సహించేది లేదని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా అనుమానంగా ఎవరు కనిపించిన అదే విధంగా నేరాల గురించి తెలిసిన తమకి సమాచారం అందించాలని సూచించారు. గతంలో ఇక్కడ ఎస్సై గా పని చేసిన రవి కిరణ్ ఒక కేసు విషయంలో విచారణలో జాప్యం చేశారనే కారణంగా సస్పెండ్ అవ్వగా జగిత్యాల టౌన్ లో ఎస్సై గా బాధ్యతలు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్ ఇక్కడ ఎస్సైగా నియమించబడ్డారు. బాధ్యతలు తీసుకున్న ఎస్సై నీ సిబ్బంది అభినందించారు.

# గ్లోబల్ లీడర్ గా ప్రధాని మోడీకి గుర్తింపు

- సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల ప్రయాణం..
- బిజెపి గన్నేరువరం మండల శాఖ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్



**నేటి సాక్షి, గన్నేరవరం,(బుర్ర అంజయ్య గౌడ్):** 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11.ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని బిజెపి గన్నేరువరం మండల శాఖ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం–సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున గన్నేరువరం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్ మాట్లాడుతూ వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేటి చంద్రారెడ్డి సొల్లు అజయ్ వర్మ, పుల్లెల్ల రాము, విలాసాగరం రామచంద్రం, అటికేం రామచంద్రం, బండి తిరుపతి, అనంతరెడ్డి, చెక్కిళ్ల చంద్రయ్య, విలాసాగరం రాజమల్లు, దొగ్గలి జగన్, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, జగన్, గట్టు కిషన్ స్వామి రెడ్డి జాలి శ్రీనివాస్ రెడ్డి, నరసింహస్వామి, పకిడి మహేందర్,గాదే వెంకన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం సంజయ్ గాంధీ నగర్, సంతోష్ నగర్ ( 8 ఇంక్ లైన్ కాలనీ ) ,రామగుండం ప్రాంతాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , చెత్త బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే మునిసిపల్ వాహనానికి అందించాలని, నిలువ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మునిసిపల్ సిబ్బంది దోమల పెరుగుదల నివారించడానికి రసాయనాల స్ప్రే, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి,కిరణ్, మెప్మా సి ఓ లు శ్వేత, శమంత, ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్ పి లు ,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు అన్ని విధాల అండగా ఉంటా

ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు: శుక్రవారం తెల్లవారుజామున హెూస్కోట వద్ద ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ప్రమాదంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి చెందిన 8 మంది మృతి చెందగా 11 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వెదురుకుప్ప మండలం,ఎస్ఆర్ పురం మండలానికి చెందిన వారై ఉ ండడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తీవ్ర దిగ్భ్రాంతికి వ్యక్తం చేశారు, దీంతో హుటాహుటిన జీడి నెల్లూరు మండల పార్టీ యువ నాయకుడు ఎట్టేరి హరీష్ యాదవ్ కు ఫోన్ చేసి క్షతగాత్రులకు వెంటనే సహాయ సహకారాలు అందించాలని ఆదేశించడంతో

## అన్నదానం..! మహాదానం..!!

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ) :**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1513 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.శనివారం అన్నదాతలుగా పుట్టినరోజు సందర్భంగా గుండ మౌనిక రాజశేఖర్ దంపతులు, పెళ్లిరోజు సందర్భంగా ముక్క నాగరాణి రవీందర్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తులసి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** శ్రీరంగరాజపురం మండలం పుల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి తులసి మృదేహానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు ఓదార్చి... అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి, ఎంపీపీ సరిత జనార్ధన్, మండల అధ్యక్షులు మణి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, సర్పంచ్ బాబు,నాయకులు హరి రెడ్డి, వెంకటేష్, యోగానందం, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో పెరికలకు ప్రాధాన్యం ఇవ్వాలి

## పెప్సీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్



**నేటి సాక్షి-వరంగల్:** ఎమ్మెల్సీ నియామకాల్లో, మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించి, కామారెడ్డి డిక్లరేషన్ అమలు దిశగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెరిక కులానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, దాని అనుబంధ సంఘాలలో, రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటేడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని పెరిక కుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పెప్సీ) జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విజ్ఞప్తి చేసారు. శనివారం సాయంత్రం శంకర్ నగర్ కాలనీ లోని పెప్సీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పెప్సీ, జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ విచ్చేసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 20నియోజకవర్గాల్లో మంచిర్యాల, హుజుర్ నగర్, కోదాడ, సూర్యాపేట, ములుగు, వరంగల్ తూర్పు, భూపాల్ పల్లి, పరకాల, పాలకుర్తి, సిద్దిపేట, జూబ్లీహిల్స్, ఎల్బీ నగర్, ఉప్పల్, హుజురాబాద్, హుస్నాబాద్, రామగుండం, పెద్దపల్లి తదితర నియోజకవర్గాల్లో ప్రభావితం చేయకలిగే బలం ఉన్న పెరిక కులానికి ప్రాతినిధ్యం ఉన్న నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వలేదన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివిధ కేటగిరిల్లో అర్హత కల్గిన స్వసంఘీయులకు అవకాశం కల్పించాలని సమావేశం తీర్మాణం చేసింది. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం వీరయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర న్యాయ సలహాదారులు గుమ్మళ్ల మల్లికార్జున్, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, చింతం లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ముడిదే వెంకటేశ్వర్లు, వరంగల్ కోశాధికారి బోళ్ల వీరప్రతాప్, పెప్సీ నాయకులు ఆవిరే వెంకటేశ్వర్లు, సందసాని నరేశ్, బేరే కేదారి తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో మాజీ మంత్రి

## గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,రాజేంద్రనగర్(చిక్కిరిశ్రీకాంత్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మణికొండ మున్సిపాలిటీ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్, అల్కాపురి టౌన్ షిప్ లో జరిగిన గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి, మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు గుడ్ మార్నింగ్ మణికొండ ప్రోగ్రామ్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇది చాలా మంచి కార్యక్రమము, ఇలాంటి కార్యక్రమాలు నిరంతర కొనసాగిస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని అన్నారు. అదేవిధంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతూ రాజేంద్రనగర్ ప్రజల పక్షాన నిలబడదామని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ధర్నా



## భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్

**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గుండ్లపల్లి నుండి గన్నేరువరం మీదిగా పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం వేంటనే చేపట్టాలని భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిని ముట్టడించారు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ శంకుస్థాపన చేసిన మావల్లే డబల్ రోడ్డు వచ్చిందని డబ్బాలు కొట్టుకుంటున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణం మాతోనే సాధ్యం అని డబ్బాలు కొట్టుకుంటున్నారు అని మండిపడ్డారు. రోడ్డు పనులు మాత్రం నత్త నడకన నడుస్తున్నాయి చారానా పనులు చేసి ఎక్కడి పనులు అక్కడే వదిలేసి ప్రజల చావులతో చెలగాటం ఆడుతున్నారు తక్షణమే ఈ రోడ్డు పనులు పుననిర్మాణం చేపట్టాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో గన్నేరువరం మండలం ప్రజలతో బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. గన్నేరువరం మండలం ప్రజలు కవ్వంపల్లి మీద పీకలదాకా కోపంతో ఉన్నరు రోడ్డు పనులు ప్రారంభించకుంటే గతంలో రసమయికి పట్టిన గతే మీకు పడుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, అటికేం రామచంద్రం గౌడ్, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, జాలి శ్రీనివాసరెడ్డి,గాదే వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 15 జూన్ 2025


# నాణ్యమైన విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

## ఎంపీ రఘునందన్ రావు




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ టౌన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్లోక యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యారంగం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమని పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలంటే నాణ్యమైన విద్య అవసరమని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఈ లక్ష్యానికి దోహద పడుతుంది అని తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గానికి ఒక ప్రమాణిక విద్యాసంస్థగా శ్లోక స్కూల్ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని..ఈ సందర్భంగా శ్లోక విద్యాసంస్థల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మరియు బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, జాపాల సుధాకర్, రాజామౌని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, బోధ యాదగిరి రెడ్డి, ఓబిసి మూర్చ రాష్ట్ర నాయకులు నీటు శ్రీశైలం గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు బాలరాజ్, రవి నాయక్, దేవేందర్ నాయక్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# “ఆపద మిత్ర” కార్యక్రమం విజయవంతంగా పూర్తి


### ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు “ఆపద మిత్ర” కార్యక్రమం విజయవంతంగా పూర్తి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఎస్సార్ యూనివర్సిటీకి చెందిన ఎనిమిది మంది సమర్పిత ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి స్వచ్ఛంద సేవకులు మే 28 నుండి జూన్ 12, 2025 వరకు హనుమకొండ జిల్లా మడికొండ లోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన “ఆపద మిత్ర” విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం అనేక విభాగాల నిపుణుల పర్యవేక్షణలో జరగగా, సమాజంలో విపత్తుల సమయంలో స్పందించే సామర్థ్యం మరియు రక్షణా సన్నద్ధత పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 15 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో ముఖ్య అంశాలు: 1) ఆరోగ్య, వైద్య సహాయం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి చే ప్రథమ చికిత్స, వైద్య ట్రైజ్ మరియు మహమ్మారి నివారణపై శిక్షణ. 2) కానూను అమలు అత్యవసర సేవలు :పోలీస్ శాఖ నిపుణులచే ప్రజా భద్రత, గుంపుల నియంత్రణ మరియు అత్యవసర రక్షణ పద్ధతులపై ప్రాయోగిక శిక్షణ. 3) పర్యావరణ మరియు భౌగోళిక ప్రతిస్పందన: అటవీశాఖ నుండి అగ్ని ప్రమాదాలు, అడవిలో జరిగే విపత్తులు మరియు వన్యప్రాణుల సంభావ్య ప్రమాదాలపై అవగాహన. 4) నీటి సంబంధిత విపత్తులు: మత్స్య మరియు సాగునీటి శాఖలచే వరద రక్షణ, నీటి భద్రత మరియు సాగునీటి విపత్తులపై శిక్షణ. 5) నిర్మాణ భద్రత: నిట్ వరంగల్ అధ్యాపకులచే భూకంప నిరోధక నిర్మాణాలు, మౌలిక సదుపాయ భద్రతపై అవగాహన. 6) మానసిక ఆరోగ్య సహాయం: మానసిక నిపుణులచే మానసిక ప్రథమ చికిత్స మరియు ట్రామా నిర్వహణపై శిక్షణ. 8) వికలాంగులకు మద్దతు: విపత్తుల సమయంలో వికలాంగుల సహాయకతపై ప్రోస్తటిక్ మరియు పునరావాస నిపుణులచే ప్రత్యేక శిక్షణ. 9) సైబర్ ప్రమాద అవగాహన: విపత్తుల సమయంలో తప్పుడు సమాచారం, ఆన్‌లైన్ మోసాలు మరియు డిజిటల్ కమ్యూనికేషన్‌పై అవగాహన కార్యక్రమాలు. ఈ కార్యక్రమానికి ఎస్సార్ యూనివర్సిటీ కళలు మరియు శాస్త్రాల కళాశాల ప్రిన్సిపాల్ అకడమిక్ మద్దతునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సమన్వయంతో ఇది విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ విద్యార్థులను భౌతిక, మానసిక, సాంకేతిక మరియు మౌలిక విపత్తులకు ప్రతి స్పందించేలా సిద్ధం చేసింది.ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ ఎస్ కోఆర్డినేటర్ డా. కె. రవీందర్ మాట్లాడుతూ %-% “విద్యార్థుల నిబద్ధత మరియు సమాజ సేవ పట్ల చూపిన సంకల్పం ఎంతో ప్రశంసనీయం. వారు విపత్తుల సమయంలో సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారు” అని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎ. అర్చనారెడ్డి, మరియు డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. ఏవీవీ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవకులను అభినందిస్తూ, “విద్యార్థులు ప్రజాసేవ పట్ల చూపిన నిబద్ధత, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది” అని ప్రశంసించారు. ఈ విపత్తు నిర్వహణ శిక్షణ సమాజాన్ని సురక్షితమైన, తెలివైన మరియు ప్రతి ఘటన సామర్థ్యంతో కూడిన సమాజంగా తీర్చిదిద్దేందుకు ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- ఐఎంఏ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి



**నేటి సాక్షి-వరంగల్:** జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎమ్ఏ) వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐఎంఎ క్యాంపస్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ అని, ప్రతి ఒక్కరూ తగిన సమయాల్లో రక్తాన్ని దానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో దాతలు అందించే రక్తం ఎంతో ఉపయోగప డుతుందన్నారు. రక్త కొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఎంఎ వరంగల్ అధ్యక్షుడు డా. కే నాగార్జునా రెడ్డి మాట్లాడుతూ... రక్తదానం అనేది ప్రాణదానం అని, ప్రతి ఒక్కరికి ఇది బాధ్యతగా భావించి పాల్గొనాలన్నారు. జనరల్ సెక్రటరీ డా. అజిత్ మహమ్మద్ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో రక్తదానం మీద ఉన్న అపోహలను తొలగించవచ్చన్నారు. ఈ శిబిరంలో వందలాది మంది డాక్టర్లు, మెడికల్ రిప్రెసెంటేటివ్స్, యువనేతాజీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు రక్తదానానికి సంబంధించిన అవగాహనను ప్రజల్లో పెంచేందుకు కృషి చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కెమిస్టు సంఘం, వైద్య సిబ్బంది, సహకారం మరువలేనిదని నిర్వాహకులు తెలిపారు.

# ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించే స్థాయికి వస్తుంది

### తుక్కుగూడ శ్లోకా స్కూల్ ప్రారంభోత్సవంలో కిచ్చెన్న



**నేటిసాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... కార్పొరేట్ విద్యసంస్థల్లోనూ సామాజిక న్యాయం పాటించి పేద పిల్లలకు సైతం ఉచితంగా చదువు చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ పట్టణంలో శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే గొప్పవ్యక్తులుగా మారేందుకు కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు. ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో మంచి ధృక్పథంతో ముందుకు సాగాలని నెగిటివ్ ఆలోచనలు చేయకుండా పాజిటివ్ థింకింగ్ చేయాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం పిల్లలకు నువ్వు ఏదైనా సాధించ గలవన్న ధైర్యం ఇవ్వాలని కేఎల్ఆర్ తెలిపారు. గొప్ప భారతదేశంగా మారి ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి మన విద్యార్థులు రావాలని కిచ్చెన్న ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందించడం నారా చంద్రబాబుకే సాధ్యం

### జిల్లా నాయకులు శ్రీధర్ యాదవ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు. గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన సోనీ అనే మహిళలు తల్లికి వందనం అమలు చేసి తమ ఖాతాల్లో డబ్బులు జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. తమకు ముగ్గురు పిల్లలు ఉన్నారని ముగ్గురు పిల్లలకు 39 వేల రూపాయలు అందాయని తమ పిల్లలను చదువుకొని కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అందుకు నిదర్శనం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం అని అన్నారు. సూపరిపాలన అందించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే సాధ్యమని ఆయన సేవలను కొనియాడారు. జీడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి స్వదేశగమన శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి, పెగడపల్లి (కె గంగాధర్) :** అమెరికా-డల్లాస్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకాగా వీరిలో తాజా మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉన్నారు. దాదాపు 18 రోజుల పాటు సాగిన పర్యటన అనంతరం శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకల్లో పాల్గొనడంతో పాటు పలు ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రవాసీలతో సమావేశాలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కృషిని, సాధించిన రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి జరిపిన తీరును వివరించి, తిరిగి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ సర్కారే నని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో మీ వంతు పాత్ర, సహకారం అందించాలని కోరినట్లు కొప్పుల వెల్లడించారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణ రావు, పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు ఉప్పుగాండ్ల నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, వీరేశం, సత్తన్న, సత్యనారాయణ రెడ్డి,గాజుల గంగాధర్, తిరుపతి నాయక్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భూ..తగాదాలే హత్యకు కారణం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హత్య కేసులో నిందితుడిని కేయూ పోలీసులు శనివారం అరెస్టు చేశారు ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ ఏసీపీ పి. నరసింహారావు వివరాలను వెల్లడించారు. హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాస్ రెడ్డి (69) తన తండ్రి ఎల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయింది. శ్రీనివాస్ రెడ్డి రెండవ భార్య సరోజన (55) మొదటి భార్య కుమారుడు చల్ల భూపాల్ రెడ్డి (45) గోడ్డలితో నరికి చంపాడని ఫిర్యాదులో పేర్కొన్నారు హసన్పర్తి మండలం పెగడపల్లి గ్రామ నివాసి భూపాల్ రెడ్డిని కేయూ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 24 గంటల్లోనే పట్టుకున్నారు. నిందితుడు చల్ల భూపాల్ రెడ్డి విచారణలో తెలిపిన వివరాల ప్రకారం తన తల్లి వనమ్మ చనిపోయిన తర్వాత తన తండ్రి చల్ల శ్రీనివాస్ రెడ్డి మృతురాలు సరోజనను రెండో వివాహం చేసుకున్నారు గత పది రోజుల క్రితం శ్రీనివాస్ రెడ్డి కాలు విరిగి వ్యవసాయం చేయలేని స్థితిలో ఉండటంతో తన తండ్రికి చెందిన 2.5 ఎకరాల భూమిని తాను కౌలు కు చేస్తానని భూపాల్ రెడ్డి అడిగాడు అయితే మృతురాలు సరోజన అందుకు అంగీకరించకుండా తన అల్లుళ్లు చేస్తారని గొడవకు దిగింది. దీంతో పక్క ప్రణాళికతో ఈనెల 11వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో మృతురాలు సరోజ ఇంటి బయట నుంచి తిరిగి వస్తుండగా ఇంటి గేటు లోపలికి రాగానే కాపు గాసిన నిందితుడు భూపాల్ రెడ్డి గొడ్డలితో ఆమె తలపై ఇతర చోట్ల నరికి చంపినట్లు విచారణలో ఒప్పుకున్నాడు నిందితుడు చల్ల భూపాల్ రెడ్డిని జూన్ 13వ తేదీ సాయంత్రం 5:40 నిమిషాలకు పోలీసులు పట్టుకున్నారు అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకున్నారు ఈ కేసును కేవలం 24 గంటల్లోనే చేదించి నిందితుడిని పట్టుకున్న ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ ఎస్ఐలు రవీందర్ శ్రీకాంత్ వారి సిబ్బందిని ఏసిపి నరసింహారావు ప్రత్యేకంగా అభినందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
15
ఆదివారం
15 జూన్ 2025

## బీజేపీ సంకల్ప సభ

### రాష్ట్ర నాయకులు అడిచేర్ల రాజు



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో సంకల్ప సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఓబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్, కార్యక్రమ ఇంచార్జీ అడిచేర్ల రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, 2014 నుండి ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా బలపడిందని, ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని చెప్పారు. మౌలిక సదుపాయాలు, డిజిటల్ విప్లవం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో దేశం అభివృద్ధి చెందిందన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి భద్రతా చర్యల ద్వారా ప్రపంచానికి భారత్ శక్తిని చాటిందని పేర్కొన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ మాట్లాడుతూ, మోదీ పాలనలో అమలైన ఉజ్వల యోజన, శ్రమయోగి మాన్ ధన్ పథకం, కిసాన్ సమ్మాన్ నిధి లాంటి పథకాల ఫలితంగా కోట్లాదిమంది లబ్ధి పొందారని వివరించారు. మండల అధ్యక్షులు కొలిపాక రాజు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాత విద్యుత్తు లేని 18 వేల గ్రామాలకు మోదీ సర్కార్ విద్యుత్తు అందించిందని, 4 కోట్లకు పైగా ఇళ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించారని తెలిపారు. 9.2 కోట్ల రైతులకు పిఎం కిసాన్ ద్వారా 20 వేల కోట్లకు పైగా అందించారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కమిషన్ల కోసం పనిచేస్తున్నారని, నిజమైన నిరుపేదలకు గానీ ఇండ్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణా జరగుతున్నా అధికారులు మౌనంగా ఉన్నారని చెప్పారు. బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామన్న ముఖ్యమంత్రి హామీ ఇప్పటికీ అమలు కాకపోవడం దురదృష్టకరం అన్నారు. స్పందించకపోతే అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు తక్కువ వర్షానికే ఇబ్బందులు పడుతున్నారు, వెంటనే మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. కేంద్రం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పబ్లిసిటీ కోసం దాన్ని తమదిగా చూపిస్తోందని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలనీ, "మేము అభివృద్ధి ఏంటో చూపిస్తాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం, సీనియర్ నాయకులు దొమ్మట రాములు, మండల నాయకులు బండిపెల్లి సునీత, కొత్తపేట రామచంద్రం, తూముల రమేష్, సంగ రవి, సాన వేణు, దారం సతీష్ రెడ్డి, రాచకొండ శ్రీధర్ రావు, ఒగ్గు కనకయ్య తదితర బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు కురవ భీమేష్ s/o కురవ నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. మాల్దకల్ వత్తమయ్యగారి s/o తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును కె. ఏరమ్మ w/o కే . నాగేష్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. హసీనా బాను w/o దౌలత్ సబ్ కు (చికిత్స) నిమిత్తం 40000 రూపాయల చెక్కును. బోయ తాయప్ప s/o బోయ పెద్ద తాయప్ప కు (చికిత్స) నిమిత్తం 32000 రూపాయల చెక్కును.లేట్ బోయ జయన్న w/o బోయ లక్ష్మీ దేవి కు (చికిత్స) నిమిత్తం 30000 రూపాయల చెక్కును. పెద్ద ముడుగుల రాఘవేంద్ర c/o కేశప్ప కు (చికిత్స) నిమిత్తం 28000 రూపాయల చెక్కును.పి జి. నర్సింహులు c/o పి జి. నారాయణప్ప కు (చికిత్స) నిమిత్తం 26000 రూపాయల చెక్కును.దొడ్ల రంగమ్మ w/o కర్రెప్ప కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును. శ్రీనివాసులు s/o టి . తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును. కురవ నాగరాజు s/o కే . చిన్న నర్సప్ప కు (చికిత్స) నిమిత్తం 21,500 రూపాయల చెక్కును. మల్లేష్ గౌడ్ s/o తిమ్మప్ప గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.కె . మర్తమ్మ w/o పరమన్న కు (చికిత్స) నిమిత్తం 19,000 రూపాయల చెక్కును. పి జి. చిన్న బాసన్న c/o పి జి. నాగప్ప కు (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును. కుమ్మరి ఉరుకుందు s/o సవారీ కు (చికిత్స) నిమిత్తం 11000 రూపాయల చెక్కును.డి . మహేశ్వరి w/o డి . బాలరాజు కు (చికిత్స) నిమిత్తం 11000 రూపాయల చెక్కును. కమ్మరి లక్ష్మీ లీలావతి w/o నాగరాజు కు (చికిత్స) నిమిత్తం 10000 రూపాయల చెక్కును. సరోజమ్మ w/o నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 8000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్ జెడ్పీటిసి లు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, PACS చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లు సుదర్శన్ రెడ్డి, వీరన్న, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, PACS వైస్ చైర్మన్ విష్ణు, జిల్లా సీనియర్ నాయకులు సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ సర్పంచ్లు రఘు వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, సిద్ధ రామప్ప, భీమ రాయుడు శ్రీరాములు, రంగస్వామి, మాజీ ఎంపీపీ ఆనంద్ గౌడ నాయకులు తూం కృష్ణ రెడ్డి, నరసింహారెడ్డి, కురుమన్న , చంద్రశేఖర్, మధు నాయకి, రాజేష్ ,శేఖర్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, నరేందర్ రెడ్డి, హనుమంతు రెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, చెన్నారెడ్డి, గోవిందు, తిమ్మరాజు, ప్రవీణ్, పరశురాముడు , సురేష్ నాయక్, వెంకటేశ్వర్ గౌడ్, నాగరాజు , తిమ్మప్ప, రమేష్ నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత కాంగ్రెస్ నాయకుల కమిషన్ల మేత



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను శనివారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... పూడికతీత పేరుతో కోట్ల అవినీతికి కాంగ్రెస్ నాయకులు తెరలేపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న భద్రకాళి చెరువు పూడికతీత కార్యక్రమంలో మట్టి తవ్వకాల్లో పారదర్శకత కరువైంది. టెండర్లు గోల్‌మాల్ పనుల పరేషాన్ నెలకొందని తెలిపారు భద్రకాళి చెరువు నీటిని నవంబర్ నెలలో వొదిలినా మార్చి వరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. వచ్చిన టెండర్లలో అర్హత లేని వారితో కుడా, ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కై కమిషన్ల ప్రాతిపదికన పనులు కేటాయించారని ఆరోపించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులు ఆలస్యం కావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్ వంటి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కమిషన్ల కోసమే పనులను ఆలస్యం చేశారని విమర్శించారు అర్హత లేని కాంట్రాక్టర్‌కు కుడా అధికారులు పనులను కమిషన్ పద్ధతిలో అప్పగించారని ఆరోపించారు. కాంట్రాక్టు పనులలో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే, మేయర్, ఇతర ప్రజా ప్రతినిధుల వాటా ఎంత అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పూడికతీత పనులు నత్తనడకన సాగాయని, జరిగిన పనుల అంచనా పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు చెరువు మట్టిని అమ్ముకోవడం సిగ్గుచేటని విమర్శించారు పనులు పూర్తి చేసే వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవద్దని డిమాండ్ చేశారు కేవలం 30 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయని అన్నారు హడావుడిగా నీళ్లు బయటకు వదిలిన అధికారులు అంతే వేగంగా పనులు చేయలేదని, కంచె గచ్చిబౌలి భూములు చదును చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి జేసీబీలు, టిప్పర్లు దొరికాయి కానీ ఖాళీ చేసిన భద్రకాళి చెరువు పూడికతీతకు కాంట్రాక్టర్‌కు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధికి, అధికారులకు జేసీబీలు దొరకలేదా అని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్ అసమర్థత, స్థానిక ఎమ్మెల్యే , అధికారుల కాసుల కక్కుర్తి, కమిషన్ల వలన పూడికతీత పనులు ఆలస్యం అయ్యాయని ఆరోపించారు ఇప్పుడు వర్షాలు పడుతుండడంతో ఎంత వరకు పనులు అయ్యాయో అంచనా ఎలా వేస్తారని ప్రశ్నించారు. పూర్తి చేయని పనులకు సైతం బిల్లులు తీసుకొనే ప్రమాదం ఉందని, వాటిపై రాబోయే ప్రభుత్వం విచారణ చేపడతామని హెచ్చరించారు. మరీ ముఖ్యంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ చట్టానికి వ్యతిరేకంగా చెరువుల్లో ఐ ల్యాండ్‌లు నిర్మిస్తున్నారు ఐ ల్యాండ్ల పేరుతో సైతం అవినీతికి తెరలేపారు కుడా, ఇరిగేషన్ అధికారులు వారి బినామీలతో పనులు చేయిస్తున్నారు భద్రకాళి చెరువు మీద ఆదారపడిన 800 మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. మొత్తం రెండు వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టపోతున్నారని వారికి భృతిని అందించాలని కోరారు. భద్రకాళి బండ్ కట్టినప్పుడు ఎన్‌జీటీ నిబంధనలను ఉ ల్లంఘించారని నాడు గగ్గోలు పెట్టిన ఇదే కాంగ్రెస్ నాయకులు నేడు ఐ ల్యాండ్‌ల పేరుతో చేస్తున్నది ఏంటీ..? భద్రకాళి చెరువు పూడికతీత పనులు 50 శాతం కుడా పూర్తికాలేదు. ఐ ల్యాండ్‌ల పేరుతో చెరువు విస్తీర్ణం తగ్గించారని, సుందరీకరణ మొదలు కాలేదని, కనీసం మత్తడి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ప్రజల తరపున కోరారు. ప్రభుత్వం వెంటనే పూడికతీత పనులు ఎంత వరకు జరిగాయో అంచనా వేయాలని కోరారు. లెక్కలు తేలే వరకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించవద్దని కోరారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూడికతీత జరిగిన ప్రదేశంలో నీరు నిలవడంతో ఒక బాలుడు చనిపోవడం బాధాకరమని అన్నారు, బాధిత కుటుంబాన్ని ఆదుకొని నగదు సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ విస్తృత స్థాయి మండల సదస్సు

- జూలై 7న అవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగలా నిర్వహించాలి
- ఎంఎస్పి జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ



**బెజ్జంకి, నేటి సాక్షి::** బెజ్జంకి మండల కేంద్రంలోని బాలికల పాఠశాల ఆవరణలో శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నాయకుడు, సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న రాష్ట్రవ్యాప్తంగా జరిగే అవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు, సీనియర్ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ జరపాలని కోరారు. గత 30 ఏళ్లుగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమ చరిత్రను కొత్త తరం వారికి వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎమ్ఎస్పి కో ఇంచార్జి మల్లిగారి యాదయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జి ముక్కెనపెల్లి రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పెర్క పర్శరాములు మాదిగ,చింతకింది పర్శరాములు, మంకాల బాలయ్య, తాడిచెట్టు భూమయ్య, మోదుంపెల్లి రాజు, కొమ్ము లక్ష్మణ్, బట్టు ప్రసాద్, బోనగిరి చంద్రయ్య, మంకాల స్వామి, మంకాల బాబు, గాలిపెల్లి మల్లయ్య, మద్దిరామ్ రాజయ్య, బుర్ర చంద్రయ్య, జెగ్గుల బాబు, బయ్యన్న, సింది కొమురయ్య, మల్లయ్య గౌడ్, బోష సుదర్శన్, మంకాల పోచమల్లు, గాజుల అనిల్ పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామికి ప్రజల నుంచి ఘన స్వాగతం



**నేటి సాక్షి,చెన్నూరు టౌన్:** తెలంగాణ రాష్ట్ర గనులు,కార్మిక శాఖ మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన డా.వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గమైన చెన్నూర్ లో తొలిసారి పర్యటించారు.ఈ సందర్భంగా జైపూర్ ఎక్స్ రోడ్ ఇందారం,రసూలుపల్లి, భీమారం, కృష్ణంపేట, చెన్నూరు పట్టణం,రామకృష్ణాపూర్, మందమర్రిలలో భారీ జన సందోహం ఏర్పడింది.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి మంత్రి ఘన స్వాగతం పలికారు.ఈ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గజమాలు,డీజేలు,బ్యాండ్ బాజాలు, డ్యాన్సులతో సభలు,ర్యాలీలను నిర్వహిస్తూ జయజయహేలు పలికారు.ప్రతి గ్రామంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి,తమ హృదయపూర్వక ప్రేమను వ్యక్తపరిచారు. చెన్నూరు పట్టణ కేంద్రంలో పలు చోట్ల బాణాసంచా కాల్చి,పూలవర్షంతో మంత్రిని సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి డా.వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మీలో ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు మీరు చూపిన ఈ ప్రేమకు నేను మరింత పని చేసి చూపిస్తాను.ఇసుక దందా పూర్తిగా అడ్డుకున్నాను,నైతికతతో అభివృద్ధికి కృషి చేస్తాను.గత ప్రభుత్వాల అవినీతి మూలంగా మీరు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనలో పారదర్శకత తీసుకువస్తోంది. ప్రతీ గ్రామానికి రూ.50 లక్షల నిధులు కేటాయించనున్నాం. విద్య,ఆరోగ్యం, రహదారులు, ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించబోతున్నాం. సోమనపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోంది.ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.పర్యటనలో జైపూర్ టు చెన్నూరు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా,పలు గ్రామాల్లో స్వాగత సభలు, అభినందన కార్యక్రమాలు జరిగాయి.భీమారం మండల కేంద్రం,పెద్దకల్వల,పెద్దపల్లి పట్టణం, గాజ్వేల్,కరీంనగర్ ,సిద్దిపేట వంటి ప్రాంతాల్లోనూ మంత్రికి అభిమానంతో స్వాగతం పలికారు.

# తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరణ



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 14:** జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని శనివారం స్థానిక మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు స్థానిక నియోజకవర్గం శాసన సభ్యులు బిఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర కళాకారులను అన్ని విధాలుగా ఆదుకుం టుందని తెలంగాణ ఉ ద్యమంలో కళాకారుల పాత్ర మరువ లేనిదని అన్నారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ జూన్ ఏదైనా మిర్యాలగూడలోని కళాభారతం నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న నలగొండ నరసన్న దరువు అంజన్న, అనువోజు వెంకటేశం మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారని తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం మల్లేష్ యాదవ్, కందుకూరి సుదర్శన్,ఆదిమల్ల యల్లయ్య, రెమడాలా శ్రీనివాస్,ఎస్. సత్యనారాయణ, నకిరేకంటి వేణు, నల్ల శ్రీనివాస్, కందుల సైదులు, గద్దల నగేష్,యల్లేష్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
15 జూన్ 2025


# దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..?

- చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది..!
- ఆలయాల విధ్వంసంపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది.. మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా బరితెగించింది.. ఆ మాఫియాను నడిపిస్తున్న ఏకైక వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని.. ఆయనకు తెలియకుండానే ఆలయాలు ధ్వంసం జరిగాయా..? అలాగే అయితే కనీసం చూడటానికి కూడా ఎందుకు రాలేదు.. స్థానికులు మీకు ఓట్లు వేసింది పురాతన ఆలయాలను ధ్వంసం చేయించడానికా..? దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..? భూములు కొట్టేయడానికే కదా ఆలయాలు ధ్వంసం చేస్తోంది.. ఆలయాల విధ్వంసంలో అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం..” అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుచానూరు పంచాయతీ దామినేడు గ్రామం సమీపంలోని పురాతన కాలం నాటి నాగాలమ్మ ఆలయాన్ని టీడీపీకి చెందిన క్రిష్ణమూర్తినాయుడు, ఆయన అనుచరులు అర్ధరాత్రి ధ్వంసం చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసిన ఆలయం వద్ద నిరసనకు దిగారు. ఆ గ్రామస్తులకు మద్దతుగా వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిలబడి ఆలయాల విధ్వంసంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలు ఎందుకు ఓట్లు వేశామా..? అని బాధపడే పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. మొన్న తిరుచానూరు పంచాయతీ పార్టీ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి వారాహి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేస్తే ఆయనపై కేసులు పెట్టి అరెస్టు చేయకుండా వదిలేయడం, సంబంధం లేని వ్యక్తులను కేసులో పెట్టి అరెస్టు చూపించడం ఎంత వరకు న్యాయం..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టుగా అధికారులు, అధికార పార్టీ నేతలు ప్రజల ఆస్తులను దోచేస్తున్నారని విమర్శించారు.

**అధికారులకు తెలిసే జరుగుతోంది**

ఆలయాలు విధ్వంసం మండల స్థాయిలో వున్న అధికారులకు అన్నీ తెలిసే జరుగుతోందన్న అనుమానం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు మోహన్‌లు అక్రమార్కులకు వంతపాడుతూ ఆలయాల విధ్వంసంకు సహకరించి వుంటారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు దేవాలయాలకు కూడా రక్షణ కరువైందన్నారు. వారాహి అమ్మవారి భక్తుడునని, సనాతన ధర్మం కాపాడుతానంటూ జనంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఇంత జరుగుతుంటే ఏమయ్యారని ప్రశ్నించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రశాంతంగా వున్న చంద్రగిరి నియోజకవర్గంను ఒక ఏడాదికే మాఫియాలకు అడ్డాగా మార్చేశారన్నారు. అమ్మవారి సన్నిధిలో ఆలయాలపై దాడులు జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని ఎక్కడ దాక్కున్నారు..? అని ప్రశ్నించారు. ఆలయాల విధ్వంసంలో ఆయన పాత్రలేదనుకుంటే ఆయన ప్రధాన అనుచరుడు కిషోర్‌రెడ్డిని పోలీసులకు అప్పగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతుంటే పోలీసులు స్పందించకపోవడం దారుణమని, విధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త పాటి మునీశ్వర రెడ్డి ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి వైస్ ఎంపిపి విడుదల మాధవ రెడ్డి సర్పంచ్ లు దామినేటి కేశవులు, ముసుకు కోటీశ్వరరావు, శివశంకర్ రాజు, ఎంపిటిసి లు కె నరేష్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, శివశంకర్, నాయకులు ముని కృష్ణయ్య, శ్రీధర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మల్లె మొగ్గలు ఉమాపతి, గురుస్వామి రెడ్డి, మల్లారపువాసు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పనిచేయాలి


- కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కో ఆప్షన్ సభ్యులు..
- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని తాటి కొండ రాజయ్య ఫంక్షన్ హాల్ లో వేములవాడ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ 200 మందితో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. కాంగ్రెస్ పార్టీలోకి రావడం మళ్ళీ తిరిగి స్వంత ఇంటికి వస్తున్నట్లుగా ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు తనను ఆకట్టుకున్నాయని, ప్రజల కోసం మరింతగా పనిచేసేందుకు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నానని, అనాడు కాంగ్రెస్ గెలిచిన 3 ఎంపీటీసీ లో తను ఒకడినని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టితో తనకు విడదీయరాని అనుబంధం పెనవేసుకుందిని కట్కూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్ననని అన్నారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి పేద ప్రజలకు అనేక పథకాలను రూపకల్పన చేసిందని తెలిపారు.. కొత్త పాత అనే తేడా లేకుండా కలసిగట్టుగా పని చేస్తు ముందుకు పోవాలన్నారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూడాలన్నారు.. గత ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడ అమలు చేయలేదన్నారు.అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందాం అన్నారు..గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసి వేర పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని వారందరు తిరిగి స్వంత గూటికి రావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో కాముటాల వేణు,కముటల రాజు, తాటికిండ అనిల్, ఎర్రబెల్లి రాజశేఖర్, వంగర కిరణ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజ్యం, కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కాచ్చకాయల ఎల్లయ్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధైత కుమార్, కృష్ణ, నాగరాజు, తోట రాజు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి,నాయకులు,కూరగాయల కొమురయ్య,బింగి మహేష్,పుల్కమ్ రాజు, గూడూరి మధు, పాత సత్యలక్ష్మి,ఫిర్ మహ్మద్, భాశెట్టి రవీందర్,పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, ముకుంద రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, కార్యకర్తలు తదితరాలు ఉన్నారు.

# దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల సేవలు గొప్పవి

- దళిత సేవారత్న అవార్డును అందుకున్న దుర్గం ప్రమీల - నగేష్
- చేసిన సామాజిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గోదావరిఖని, జూన్ 14: పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు “దళితసేవా రత్న” అవార్డును - 2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు జూన్ 14న రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ కరోనా విపత్కర సమయంలో నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినందుకు, నిరుపేదలకు విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో , పౌర హక్కులు , మానవ హక్కుల కార్యకర్తగా, అవినీతి-అక్రమాలు దోపిడీ నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ... అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సమాజసేవకు 24ĺ7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి కి వెండి కిరీటం



**నేటి సాక్షి,చెన్నూరు టౌన్:** చెన్నూరు నియోజకవర్గంలో చెన్నూరు లోవిస్తృతంగా పర్యటిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూర్ వద్ద బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు మంత్రి వివేక్ వెంకటస్వామిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు కాంగ్రెస్ నాయకులు హేమంత్ రెడ్డి దంపతులు వెండి కిరీటం పెట్టి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మామిడి రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటాం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా(బాదూరు బాల) :** తిరుపతి /దామల చెరువు జూన్ 14 :మామిడి రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అలాగే మామిడి వినియోగం ఇంకా పెరగాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మామిడి రైతులు, మామిడి ప్యాక్టరి యజమానులు, ప్రాసెసింగ్ యూనిట్ లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారికి మామిడి కాయలు సీజన్ పూర్తి అయ్యే వరకు మామిడి కాయలను పూర్తిగా కోనేవిధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకొని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. శనివారం దామలచెరువు/ పాకాల మామిడి రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మామిడి రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అలాగే మామిడి వినియోగం ఇంకా పెరగాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. మామిడి రైతులు, మామిడి ప్యాక్టరి యజమానులు, ప్రాసెసింగ్ యూనిట్ లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి వారికి మామిడి కాయల సీజన్ పూర్తి అయ్యే వరకు మామిడి కాయలను పూర్తిగా కోనేవిధంగా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. రైతులకు, సంస్థలకు సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వం దానిపై సమగ్ర దృష్టి సారించి వారికి న్యాయం చేయాలన్నారు. రైతులు గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో ప్రధాన పంటలపై దృష్టి సారించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక పంటపై ధర తగ్గితే ఇంత క్షుణ్ణంగా పరిశిలించడం , వాటిపై అనేక మార్లు సమవేశం ఏర్పాటు చేయడంగాని దానిపై ఒక యాప్ ను పెట్టుకొని ఎప్పటికప్పుడు వాటిపై ఇలా సమీక్షించడం నేను ఏ ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రి గారు మన రాష్టానికి చాల గర్వకారణమని తెలిపారు . రాష్ట్రంలో పొగాకు సమస్య వచ్చినప్పుడు కొన్ని జిల్లాలలో ఇంటర్ క్రాప్, కోకో పంటలు పండిస్తున్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేస్తూ ముందుకు వెళ్ళుతున్నమన్నారు. మామిడి 5.5 లక్షల హేక్టర్లలలో తోతాపురి మామిడి వుందని ఈ మామిడి కేవలం పల్ఫ్ మాత్రమే ఉపయోగపడుతుదన్నారు. మామిడి రైతుల గురించి పూతలపట్టు, చిత్తూరు , చంద్రగిరి ఎంఎల్ఏ లు ఎప్పుడు చూసినా నాతో మామిడి రైతుల సమస్యల గురించి మాట్లాడేవారు. వారు తెలిపిన విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకోని వెళ్ళగా వారు తక్షణమే మామిడి రైతులను వారి కష్టాలను తెలుసుకొని కిలో మామిడికి ప్రభుత్వం పరంగా అదనంగా 4 రూపాయలను ఇస్తామని ప్రకటించారని తెలిపారు. ఎట్టిపరిస్తితిలోను 12 రూపాయల కంటే తక్కువగా కొనడానికి వీలులేదని స్పష్టంగా తెలిపారు . నేను మీకు స్పష్టమైన హామీ ఇస్తున్నా రైతు దగ్గర చివరి మామిడి కాయను కూడా వదలకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. మామిడి కంపెని వారు ఎక్కడైతే తక్కువ ధరకు మామిడి కాయలు దొరుకుతాయో అక్కడకు వెళ్లి కొనుగోలు చేస్తారు.. అలా జరగకుండా ఉండాలనేది మన ప్రభుత్వ వుద్దేశం అన్నారు ఈ సారి మందుల వాడకం వలన ఎక్కువగా ఖర్చులు అయ్యాయని తెలిపారు. రాబడి రాకముందే కాయలను కొయడం వలన ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు . ఈ జిల్లాకు క్రిష్ణగిరి నుండి కూడా మామిడి రావడం వలన ఎక్కువగా నిలవ వున్నదని అన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ :-కొన్ని రోజులుగా చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల కలెక్టర్లు మామిడి రైతులతోనూ ప్రాసెసర్లతోను సమావేశాన్ని ఏర్పాటు చేసి మామిడి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ యాజమాన్యం కిలో రూ 8 తప్పకుండా రైతులకు చెల్లిస్తే ప్రభుత్వం తరుపున రూ 4 రూపాయలు అందుతుందన్నారు. గత సంవత్సరం ఎన్నడూ లేని విధంగా మామిడికి నాలుగు రూపాయలు ప్రోత్సాహక ధర ఈ ప్రభుత్వంలో లభించడం రైతులకు చాలా గొప్ప విషయం. **చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ**

కొద్దిమంది ప్రాసెసింగ్ యూనిట్లు ధరను తగ్గించడం వల్ల కొన్ని సమస్యలు ఉన్నాయని ప్రతి ప్రాసెసింగ్ యూనిట్ యాజమాన్యం తప్పక కిలోకి 8 రూపాయలు చెల్లించవలసిందిగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని మరియు ఉద్యాన శాఖను కోరడం జరిగిందని అన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ :- తోతాపురిమామిడికి అదనంగా కిలోకి రూ 4 ప్రోత్సాహక ధర ఈ ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఎవరు ఇవ్వలేదన్నారు. రైతులు, మామిడి సంఘ నాయకులు , ట్రేడర్స్ , పల్ఫ్ ప్రాసెసింగ్ యూనిట్ వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక రైతులందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ఎప్పుడు లేని విదంగా ప్రభుత్వం మామిడి రైతుకు అదనంగా 4 రూపాయలు ఇవ్వడం చాల సంతోషంగా వుందని తెలిపారు ఈ కార్యక్రమం లో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు,చంద్రగిరి శాసన సభ్యులు పులి పర్తి నాని, పూతలపట్టు శాసన సభ్యులు మురళి మోహన్, చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ జిల్లా కలెక్టర్ డా, ఎస్ వెంకటేశ్వర్, హార్టికల్చర్ మరియు సిరికల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి దశరద రామిరెడ్డి, వ్యసాయ శాఖాధికారి ప్రసాద్, ఏపిఎమ్ఐపి సతీష్, హార్టికల్చర్ అధికారిణి శివకుమారి, ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, మామిడి రైతు సంఘ నాయకులు, మామిడి రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.